# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
25-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 7

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## సీఎం రేవంత్‌తో రాజీ?!

మంత్రి పదవి కోసం సరికొత్త వ్యూహం

అసెంబ్లీలో ముఖ్యమంత్రితో ఏకాంత భేటీ

తెలంగాణ పొలిటికల్ సర్కిల్లో సరికొత్త చర్చ

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో : సీఎం రేవంత్ రెడ్డితో కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి రాజీ కుదుర్చుకున్నారా? ఇద్దరి మధ్య వివాదాలు సమసి పోయాయా? పరస్పరం


- మిగతా 2,వ పేజీలో


## కోవిడ్ విషాదాలను మరచిన ప్రధాని మోడీ

మండిపడ్డ విపక్ష నేత రాహుల్

## తెలుగు రాష్ట్రాల్లో భారీగా పెరగనున్న నియోజకవర్గాలు!

పునర్విభజన ప్రక్రియను మొదలు పెట్టనున్న కేంద్రం

ఈ పార్లమెంటు సమావేశాల్లోనే బిల్లు

ఎన్డీఏ సమావేశాల్లో కీలక నిర్ణయం

తెలుగు రాష్ట్రాలకు గుడ్ న్యూస్ చెప్పింది కేంద్ర ప్రభుత్వం. నియోజకవర్గాల పునర్విభజనకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాలు పెరగనున్నాయి. ఈ మేరకు ఈ ప్రక్రియ ప్రారంభించింది కేంద్ర ప్రభుత్వం. ఈ మేరకు సోమవారం ఢిల్లీలో జరిగిన ఎన్డీఏ సమావేశంలో స్పష్టతనిచ్చింది. 2029 నాటికి అసెంబ్లీ, పార్లమెంటు సీట్లను 50% పెంచే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.



క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్

ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లును ప్రవేశపెట్టి అవకాశం కనిపిస్తోంది.. ఒకవేళ నియోజకవర్గాల పెంపు జరిగితే ఏపీలో అసెంబ్లీ స్థానాలు 263 కు.. పార్లమెంటు స్థానాలు 38కు పెరిగే ఛాన్స్ కనిపిస్తోంది. ఇదే జరిగితే రాజకీయ ఆశవహులకు చక్కటి అవకాశం. రెండు తెలుగు రాష్ట్రాల్లో కొత్తగా పోటీ చేసేందుకు వందలాదిమందికి ఛాన్స్ దక్కనుంది అన్నమాట.



## హస్తం వదిలి గులాబీ గూటికి!

జీవన్ రెడ్డి కోసం చివరి వరకు కాంగ్రెస్ ప్రయత్నాలు

కాంగ్రెస్ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చర్చలు విఫలం

దశాబ్దాల బంధాన్ని తెంచుకున్న సీనియర్ నేత

ఈరోజు అధికారికంగా ప్రకటన • జగిత్యాల లో భారీ బహిరంగ సభ

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి దారులు మూసేశారా? తుది నిర్ణయానికి వచ్చేసారా? నేడు అధికారికంగా తన నిర్ణయాన్ని ప్రకటించనున్నారా? అంటే ఔననే సమాధానం వినిపిస్తోంది. బుధవారం జగిత్యాలలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు జీవన్ రెడ్డి సన్నాహాలు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. దాదాపు 5,000 మంది కార్యకర్తలతో ఈ సభ నిర్వహించనున్నట్లు సమాచారం. ఈ సభ వేదిక నుంచి తాను కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు


- మిగతా 3వ పేజీలో


## వైఎస్ ఫ్యామిలీకి పొలిటికల్ డామేజ్!

### విజయమ్మ లేఖతో కలకలం

జగన్మోహన్ రెడ్డితో రాజశేఖర్ రెడ్డి సన్నిహితుల భేటీ

వివాదానికి పరిష్కారం చూపే ప్రయత్నం

వైయస్ కుటుంబంలో ఆస్తి చిచ్చు రోజు రోజుకు ముదురుతున్న సంగతి తెలిసిందే. తాజాగా వైయస్ విజయమ్మ తన కుమారుడు జగన్మోహన్ రెడ్డి తప్పు అంటూ న్యాయస్థానానికి లేఖ రాశారు. తన కుమార్తె షర్మిల పిల్లలకు అన్యాయం చేస్తున్నారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దేవుడు పై ప్రమాణం వేసి నిజం చెబుతున్నాను అంటూ చెప్పుకొచ్చారు.



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** దీంతో జగన్మోహన్ రెడ్డి చెబుతున్నది అబద్ధం అని ఎక్కువ మంది నిర్ధారణకు వస్తున్నారు. మరోవైపు వైయస్ విజయమ్మ రాసిన లేఖ ఫేక్ అని.. అది షర్మిల సృష్టించినదని.. దీని వెనుక ఏపీ సీఎం చంద్రబాబు ఉన్నారంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే అది వైయస్ కుటుంబ వ్యవహారం అయితే.. మధ్యలో చంద్రబాబుకు


- మిగతా 2,వ పేజీలో


## ఇవి వాహనాలపై 20శాతం డిస్కౌంట్

పెద్ద ఎత్తున ఇవి ఛార్జింగ్ సెంటర్లు ఏర్పాటు

ముందుకు వచ్చిన మహింద్రా తదితర కంపెనీలు

రవాణామంత్రిపొన్నంప్రభాకర్



హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ) తీసుకువస్తున్నట్లు తెలిపారు.


- మిగతా 3,వ పేజీలో





## పెద్దిరెడ్డి పై బ్రహ్మాస్త్రం!

నల్లారి కుటుంబంతో కలిసి చంద్రబాబు నయా స్కెచ్

పుంగనూరు బరిలో సినీ నటుడు నారా రోహిత్

వచ్చే ఎన్నికల్లో ఆ ఫ్యామిలీకి చెక్ పెట్టాలని ముఖ్యమంత్రి నిర్ణయం

ఏపీ సీఎం చంద్రబాబు రాజకీయ అపర చాణుక్యుడు. ఆయన వ్యూహం పన్నారు అంటే ప్రత్యర్థులకు ఇబ్బందులు తప్పవు. ప్రతికూల పరిస్థితులు ఎదురైనా తన వ్యూహాలను అమలు చేయగల నేర్పరి. ప్రతికూల పరిస్థితుల్లోనే ఆయన తెలుగుదేశం పార్టీని, ప్రభుత్వాన్ని తన చేతుల్లోకి తీసుకున్నారు. ఈ రాష్ట్ర ప్రజల అభిమానాన్ని చూరగొని తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చారు.



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ప్రజల ఆమోదయోగ్యంతో సుదీర్ఘకాలం ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. అయితే తన సొంత జిల్లా చిత్తూరులో మాత్రం పూర్తిస్థాయిలో పట్టు సాధించలేకపోయారు. ముఖ్యంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఓడించలేకపోయారు. అయితే ఇప్పుడు నల్లారి కుటుంబంతో కలిసి పెద్దిరెడ్డి ఫ్యామిలీని చెక్ పెట్టాలన్న ఆలోచనలో ఉన్నారు చంద్రబాబు. ముఖ్యంగా పుంగనూరు నియోజకవర్గంలో ప్రత్యేక ఆలోచనతో ఉన్నారు.


- మిగతా 3,వ పేజీలో





2లో


## పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు

కోవిడ్ తరహా సంక్షోభం

నేడు అఖిలపక్షంతో ప్రభుత్వం భేటీ ?

## కేటీఆర్ చుట్టూ ఉచ్చు!

ఫార్ములా ఈ కార్ రేసులో ఏ 1 నిందితుడు

చార్జ్ షీట్ దాఖలు చేసిన ఏసీబీ

కేసు విచారణలో అనేక మలుపులు



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్ పై ఫోకస్ పెట్టిందా? ఆయనను కేసులతో ఉక్కిరి బిక్కిరి చేయనుందా? ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏ1 గా ఏసీబీ చార్జ్ షీట్ అందులో భాగమేనా?


2లో




## మతం మారితే ఎస్సీ హక్కులు కోల్పోతారు

క్రిష్టియానిటీలో కుల వ్యవస్థ లేదు

క్రిష్టియన్ మతం స్వీకరిస్తే ఎస్సీ,ఎస్టీ హక్కులు ఉండవు

హిందువుల,సిక్కు, బౌద్ధ మతస్థులకే కుల హక్కులు

ఎపి హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, క్రైమ్ మిర్రర్:** మతమార్పిడికి సంబంధించి సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మతం మారిన ఎస్సీలకు ఆ హోదా ఉండదని స్పష్టం చేసింది. క్రిష్టియన్‌లోకి

# సీఎం రేవంత్‌తో రాజీ?!

సహకరించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారా? రాజగోపాల్ రెడ్డికి విస్తరణలో మంత్రి పదవి ఖాయమా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఎప్పుడు రేవంత్ రెడ్డి తో విభేదించే రాజగోపాల్ రెడ్డి ఆయనతోనే ఏకాంత భేటీ జరపడం ఇప్పుడు పొలిటికల్ వర్గాల్లో సరికొత్త చర్చకు దారితీసింది. సీఎం రేవంత్ రెడ్డి తో రాజగోపాల్ రెడ్డి రాజీ కుదుర్చుకున్నట్లుగా ప్రచారం నడుస్తోంది. మంత్రి పదవి విషయంలో గతంలో తాను చాలా విమర్శలు చేసి ఉండడంతో.. అవి తనకు మైనస్ కాకుండా ఉండేలా రాజు చేసుకునేందుకు రాజగోపాల్ ప్రయత్నిస్తున్నట్టుగా కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి.

**ఆది నుంచి రేవంత్ పై వ్యతిరేకత..**

రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరికను ఆది నుంచి రాజగోపాల్ రెడ్డి వ్యతిరేకించేవారు. రేవంత్ కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత వారి మధ్య సంబంధాలు కూడా అంతంతమాత్రంగానే ఉండేవి. రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో రాజగోపాల్ రెడ్డి ఆయనపై తీవ్రస్థాయిలో విరుచుకుపడేవారు. రేవంత్ నాయకత్వాన్ని ప్రశ్నిస్తూ ఆయన పాల్గొన్న అధికారిక కార్యక్రమాలకు దూరంగా ఉండేవారు. ఒక్క దశలో అయితే రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకొని వ్యక్తిగత ఆరోపణలు కూడా చేసేవారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంతో విభేదించిన రాజగోపాల్ రెడ్డి తర్వాత బిజెపిలోకి వెళ్లారు. కాంగ్రెస్ గెలిచే ఛాన్స్ కనిపించడంతో మళ్లీ అదే పార్టీలోకి వచ్చారు. అటు తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మంత్రి పదవి కోసం గొడవ పెట్టుకున్నారు. అప్పటినుంచి సీఎం రేవంత్ రెడ్డితో విభేదిస్తూనే వచ్చారు.

**ఎన్నో రకాల ప్రయత్నాలు..**

సీఎం రేవంత్ రెడ్డి విషయంలో కాంగ్రెస్ పార్టీని హెచ్చరిస్తూ వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. ప్రభుత్వాన్ని మార్చేస్తానని.. సీఎం అవుతానని కూడా ప్రకటనలు చేశారు. ఆ ప్రయత్నాల్లో భాగంగానే కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో రహస్యంగా సమావేశం అయ్యారన్న ప్రచారం కూడా జరిగింది. పార్టీ కోసం కష్టపడిన సీనియర్లను కాదని.. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యం ఇస్తున్నారని ఆయన బహిరంగ విమర్శలు చేస్తూ వచ్చారు. పాలనాపరంగా కూడా ఆరోపణలు చేశారు. అయితే రాజగోపాల్ రెడ్డి విషయంలో రేవంత్ రెడ్డి కూడా తేలిగ్గా తీసుకునేవారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో రేవంత్ పరపతి పెరగడంతో రాజగోపాల్ రెడ్డి పునరాలోచనలో పడ్డారు.

**విస్తరణ నేపథ్యంలోనే..**

తెలంగాణ మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న వార్తలు వస్తున్నాయి. ఒకరిద్దరు మంత్రులను మార్చి కొత్త వారిని తీసుకుంటున్నారు అన్న ప్రచారం కూడా ఉంది. ఇప్పటికే మంత్రివర్గంలో రాజగోపాల్ రెడ్డి సోదరుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉన్నారు. ఆయన మార్పు ఉంటుందన్న ప్రచారం కూడా ఉంది. ఒకవేళ ఆయనను తొలగిస్తే ఆ స్థానంలో సోదరుడు రాజగోపాల్ రెడ్డిని మంత్రివర్గంలోకి తీసుకుంటారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు రాజగోపాల్ రెడ్డి. కానీ గతంలో రేవంత్ విషయంలో చాలా రకాల వ్యాఖ్యలు చేశారు రాజగోపాల్ రెడ్డి. అవి ఇబ్బందికరంగా మారకుండా ఉండాలని ఇప్పుడు సీఎంతో రాజీ కుదుర్చుకున్నట్లు తెలంగాణ పొలిటికల్ సర్కిల్ చర్చ నడుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

## కేటీఆర్ చుట్టూ ఉచ్చు!

కేటీఆర్ అరెస్టు తప్పదా? తెలంగాణ పొలిటికల్ వర్గాల్లో దీనిపైనే చర్చ నడుస్తోంది. గత కొద్ది రోజులుగా ఈ కార్ రేస్ కేసు పై చర్చ నడుస్తూనే ఉంది. కేటీఆర్ చుట్టూ ఉచ్చు బిగిస్తూనే ఉంది. అయితే తాజాగా ఏసీబీ అధికారులు నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయడం సంచలనంగా మారింది. ఏకంగా ఈ కేసులో ఏ 1గా కేటీఆర్ ను చూపించగా.. ఏ 2 గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ 3 గా హెచ్ఎండిఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బి ఎల్ ఎన్ రెడ్డి, ఖ4 గా స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వరరావు, ఏ 5 గా యు కేకు చెందిన ఫార్ములా ఈ ఆపరేషన్ సంస్థను చూపడం చూస్తుంటే కేసు బిగుసుకున్నట్టుగానే ఉంది. నిబంధనలకు విరుద్ధంగా రూ.55 కోట్లను విదేశీ సంస్థలకు నేరుగా మళ్ళించినట్లు చార్జ్ షీట్ లో పేర్కొన్నారు.

**కేటీఆర్ కోసమే?**

అయితే ఈ కేసు పూర్తిగా కేటీఆర్ మెడకు చుట్టుకునే పరిస్థితి కనిపిస్తోంది. ఈ కేసులో కేటీఆర్ ను విచారించేందుకు గతంలో గవర్నర్ అనుమతి కూడా తీసుకున్నారు. క్యాబినెట్లో సుదీర్ఘంగా చర్చించి కేటీఆర్ విషయంలో దూకుడుగా ముందుకు వెళ్లాలని కూడా నిర్ణయించుకున్న సంగతి తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి 2024 డిసెంబర్ 18న ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. దీని ఆధారంగా ఈ డిసైతం మరో కేసు నమోదు చేసింది. ఇది పూర్తిగా నేరపూరిత కుట్ర అని.. ఇతరులకు లాభం కలిగించేలా వ్యవహరించారని ఏసీబీ అభియోగాలు మోపింది. అయితే వరుస కేసులతో గులాబీ పార్టీని ఉక్కిరి బిక్కిరి చేయాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది.

**విదేశీ సంస్థ పై సైతం..**

2023 ఫిబ్రవరిలో గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు హుస్సేన్ సాగర్ వద్ద ఫార్ములా ఈ కారు రేస్ నిర్వహించారు. అయితే ఈ కేసులో అనేక ట్విస్టులు ఉన్నాయి. తొలుత నిర్వహణకు సంబంధించి ఒక సంస్థతో ఒప్పందాలు చేసుకుంటే అది తప్పుకుంది. తరువాత విదేశీ సంస్థలు ప్రవేశించాయి. ఇప్పుడు అదే అంశాన్ని తీసుకుని ఏసీబీ విచారణ కొనసాగుతోంది. అయితే ఈ కేసు దర్యాప్తు అంత ఈజీగా తేలే అవకాశం లేదు. రేసు నిర్వహణ సంస్థ విదేశాల్లో ఉండడం.. ఆ సంస్థ ప్రతినిధులను విచారించకుండా కేసు ముగించడం సాధ్యం కాదు. ఏసీబీకి విచారించే అధికారం లేకపోవడంతో ఆన్లైన్లో విచారించి ఆ వివరాలను చార్జిషీట్లో పేర్కొంది. మరోవైపు అరవింద్ కుమార్ ఐఏఎస్ అధికారి కావడంతో ప్రాసిక్యూట్ చేయడానికి డిఓపిటి అనుమతి తీసుకుంది. అదే సమయంలో కేటీఆర్ ప్రజాప్రతినిధి కావడంతో గవర్నర్ అనుమతి కోరింది. అయితే ఈ అనుమతులు లభించడంతో ఇప్పుడు ఈ కేసులో చార్జ్ షీట్ దాఖలు చేసింది ఏసీబీ. విదేశీ సంస్థకు ముడిపడిన అంశం కావడంతో విచారణ సులువుగా తేలుతుందా? లేదా? అన్నది చూడాలి.

## పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు



న్యూఢిల్లీ,మార్చి24:పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల అంశంపై సమీక్ష నిర్వహించే నేపథ్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వం అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. పశ్చిమాసియా అంశంపై పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగించిన విషయం తెలిసిందే. సోమవారం లోక్‌సభలో, ఇవాళ రాజ్యసభలో ఆయన ప్రసంగించారు. ఇరాన్ సంక్షోభం వల్ల ప్రపంచవ్యాప్తంగా దీర్ఘకాలిక ప్రభావం పడే అవకాశాలు ఉన్నట్లు లోక్‌సభలో మోదీ అన్నారు. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ధీటుగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. కోవిడ్‌ను ఎదుర్కొన్న రీతిలో రాబోయే రోజులకు సన్నద్ధంగా ఉండాలన్నారు. ఇవాళ రాజ్యసభలో కూడా మోదీ ఈ అంశాలనే ప్రస్తావించారు. అన్ని వనరుల నుంచి గ్యాస్‌ను, క్రూడ్ ఆయిల్‌ను సమీకరించే ప్రయత్నం చేస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. పశ్చిమాసియాలో యుద్ధం వల్ల తీవ్ర ఎనర్జీ సంక్షోభం ఏర్పడిందని, ఆ సంక్షోభాన్ని తట్టుకునే రీతిలో ప్రయత్నాలు జరుగుతున్నట్లు వెల్లడించారు. చర్చలు, దౌత్యం ద్వారా శాంతిని నెలకొల్పాలని భావిస్తున్నామన్నారు. యుద్ధ ఉద్రిక్తతలు తగ్గాలని, హోర్ముజ్ జలసంధిని ఓపెన్ చేయాలని ఆయన కోరారు. శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ఒకవేళ పశ్చిమాసియా పరిస్థితులు సుదీర్ఘ కాలం కొనసాగితే అప్పుడు పరిస్థితులు భయానకంగా ఉంటాయన్నారు. భారత్ వద్ద ప్రస్తుతం 53 లక్షల మెట్రిక్ టన్నుల రిజర్వ్ ఇంధనం ఉన్నట్లు చెప్పారు. రాబోయే రోజుల ఆ సంఖ్యను 65 లక్షల మెట్రిక్ టన్నులకు చేర్చనున్నట్లు తెలిపారు. ఇంధన నౌకల తయారీ ప్రాజెక్టు కోసం సుమారు 70 వేల కోట్లు కేటాయించినట్లు చెప్పారు.

## పెద్దిరెడ్డిపై బ్రహ్మాస్త్రం!



అక్కడ సరైన అభ్యర్థిని ఎంపిక చేసినట్లు ప్రచారంలో ఉంది.

**నల్లారి కుటుంబంతో విభేదాలు..**

పుంగనూరు నుంచి సుదీర్ఘకాలం రాజకీయాలు చేస్తూ వచ్చారు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. ఆయనకు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తండ్రి అమర్నాథ్ రెడ్డితో రాజకీయ వైరం ఉంది. అదే వైరం కిరణ్ కుమార్ రెడ్డితో కొనసాగుతూ వచ్చింది. మరోవైపు చంద్రబాబుతో సైతం ఆ రెండు కుటుంబాలకు వైరం ఉంది. అయితే ప్రత్యేక పరిస్థితుల్లో నల్లారి ఫ్యామిలీ చంద్రబాబుకు అనుకూలంగా మారింది. కిరణ్ కుమార్ రెడ్డి సోదరుడు కిషోర్ కుమార్ రెడ్డి ప్రస్తుతం తెలుగుదేశం ఎమ్మెల్యేగా ఉన్నారు. కిరణ్ కుమార్ రెడ్డి సైతం బిజెపి తరఫున మొన్న రాజంపేట నుంచి పోటీ చేసి ఓడిపోయారు. అయితే ఇప్పుడు చంద్రబాబుతో పాటు కిరణ్ కుమార్ రెడ్డి మాస్టర్ ప్లాన్ వేసినట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో పెద్దిరెడ్డి ఫ్యామిలీ హవాకు చెక్ పెట్టాలని గట్టి ప్రయత్నంలో ఉన్నట్లు సమాచారం.

**ఫ్యామిలీ హవా..**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరు నుంచి.. ఆయన సోదరుడు ద్వారకానాథ్ రెడ్డి తంబళ్లపల్లె నుంచి.. కుమారుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి రాజంపేట పార్లమెంట్ స్థానం నుంచి గెలుస్తూ వచ్చారు. అందుకే ఇప్పుడు పెద్దిరెడ్డి ఫ్యామిలీని టార్గెట్ చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. ముఖ్యంగా జిల్లాల విభజనలో పుంగనూరు నియోజకవర్గాన్ని అడ్డగోలుగా చీల్చింది. నియోజక వర్గాల పునర్విభజనతో ఆ రెండు నియోజకవర్గాలను ముక్కలు చేయాలని భావిస్తోంది. మరోవైపు భూముల ఆక్రమణ కేసులు పెద్దిరెడ్డిని వెంటాడుతున్నాయి. ఆయన కుమారుడు మిథున్ రెడ్డి మద్యం కుంభకోణం కేసులో అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం బెయిల్ పై ఉన్నారు.

**గట్టి అభ్యర్థి..**

అయితే పుంగనూరులో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హవాకు చెక్ చెప్పాలంటే గట్టి అభ్యర్థి అవసరం. ఈ నేపథ్యంలో నారా కుటుంబం నుంచి ఒకరిని బరిలో దించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. చంద్రబాబు తమ్ముడు రామ్మూర్తి నాయుడు కుమారుడు, సినీ నటుడు నారా రోహిత్ తో అక్కడ పోటీ చేయిస్తారని తెలుస్తోంది. ప్రత్యక్ష రాజకీయాల పట్ల ఆసక్తి చూపిస్తూ నారా రోహిత్ ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో త్వరలో నారా రోహిత్ పేరును పుంగనూరు అభ్యర్థిగా ప్రకటించి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయిస్తారని పొలిటికల్ సర్కిల్లో ప్రచారం నడుస్తోంది. నల్లారి కుటుంబంతో కలిసి నారా చంద్రబాబు గట్టి స్కెచ్ వేస్తున్నట్లు సమాచారం. ఇది ఎంతవరకు వర్కౌట్ అవుతుందో చూడాలి.

## మతం మారితే ఎస్సీ హక్కులు కోల్పోతారు

(మొదటి పేజీ తరువాయి)

మారిన వారికి ఎస్సీ కింద లభించే వెసలుబాటు ఉండదని తేల్చింది. మతం మారితన తరవాత అట్రాసిటీ చట్టం కింద కేసులపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. క్రైస్తవంలోకి మారిన వారు ఎస్సీ హక్కులు పొందలేరని స్పష్టం చేసింది. హిందువులు, బౌద్ధులు, సిక్కులు మాత్రమే ఆ హక్కులు పొందుతారని పేర్కొంది. ఈ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ చింతాడ ఆనంద్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టి.. మంగళశారం తుది ఉత్తర్వులు జారీ చేసింది. బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెంలో పాస్టర్ చింతాడ ఆనంద్ ఎటువంటి అనుమతులు లేకుండా చర్చి నిర్వహించడంపై అక్కల రామిరెడ్డితో పాటు స్థానికులు అభ్యంతరం తెలిపారు. వారిపై అట్రాసిటీ నిరోధక చట్టం కింద ఆనంద్ కేసు పెట్టారు. ఆ కేసును కొట్టివేయాలంటూ రామిరెడ్డి, స్థానికులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. చింతాడ ఆనంద్ పాస్టర్‌గా పనిచేస్తుండటంతో క్రైస్తవుడవుతారని.. రాజ్యాంగం ప్రకారం షెడ్యూలు కులాలకు సంబంధం ఉండదని రామిరెడ్డి తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. పుట్టుకతో హిందువు అయినా.. క్రైస్తవం స్వీకరించడంతో ఆనంద్ షెడ్యూల్ కులానికి చెందరని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అట్రాసిటీ చట్టంలోని సెక్షన్లు ఆయనకు వర్తించవని, ఫిర్యాదు చట్ట వ్యతిరేకమని.. తమపై పెట్టిన కేసుకు విచారణార్హత లేదని వాదించారు. రామిరెడ్డి తరఫు న్యాయవాదుల వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. క్రైస్తవ మతంలో కులవ్యవస్థ లేదని పేర్కొంది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన వారికే ఎస్సీ హక్కులు పొందే అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆనంద్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ అంజరియా ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించింది. హిందూ, బౌద్ధ, సిక్కు మతాల్లోని వారు మాత్రమే ఎస్సీ హోదాకు అర్హులని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలా కాకుండా మతం మారితే ఎస్సీ హోదా రద్దవుతుందని తేల్చి చెప్పింది. క్రైస్తవ మతంలోకి మారి పాస్టర్‌గా పని చేస్తున్న వ్యక్తి ఎస్సీ, ఎస్టీ చట్టం కింద రక్షణ పొందలేరని స్పష్టం చేసింది. పాస్టర్ ఆనంద్ దశాబ్దానికి పైగా క్రైస్తవంలో ఉన్నారని.. తిరిగి మారలేదని నిరూపణ అయిందని ధర్మాసనం పేర్కొంది.

## కోవిడ్ విషాదాలను మరచిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ: పశ్చిమాసియా ఉద్రిక్తతలను గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్లమెంటులో మాట్లాడుతూ పరిస్థితి కోవిడ్ తరహాలా ఉందంటూ పేర్కొనడంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. కోవిడ్ మహమ్మారి సమయంలో జరిగిన విషాదాల గురించి ఆయన మరిచిపాయారా? అని ప్రశ్నించారు. పార్లమెంటు వెలుపల మీడియాతో రాహుల్ మంగళవారంనాడు మాట్లాడారు. 'పార్లమెంటులో ఆయన నిన్న సందర్భోచితం కాని మాటలు మాట్లాడారు. కరోనా మహమ్మారితో ప్రస్తుత సందర్భాన్ని పోల్చారు. ఎల్పీజీ, పెట్రోల్ ధరల్లో ఇప్పుడే పెరుగుదల మొదలైంది. ఇంతలోనే పరిస్థితిని కరోనా మహమ్మారి రోజులతో ఆయన పోలుస్తున్నారు. కరోనా విరుచుకుపడిన సమయంలో జరిగిన విషాదాల గురించి ఆయన మరిచిపోయినట్టున్నారు' అని రాహుల్ అన్నారు. దేశ విదేశాంగ విధానంపై రాహుల్ విమర్శలు గుప్పిస్తూ, దేశ విదేశాంగ విధానం మోదీ వ్యక్తిగత విదేశాంగ విధానంగా మారిందని, అంతర్జాతీయంగా ఇదొక హాస్యాస్పద అంశంగా మారిందని అన్నారు. 'మోదీ రాజీపడితే మన విదేశాంగ విధానం కూడా రాజీపడినట్టే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోదీ రాజీకొచ్చినట్టే కనిపిస్తోంది' అని వ్యాఖ్యానించారు. మధ్యఆసియాలో పరిణామాలపై ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న అఖిలపక్ష సమావేశంపై అడిగినప్పుడు, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసినా సరిదిద్దుకోలేని నిర్మాణాత్మక తప్పిదం జరిగిందని అన్నారు. అమెరికా ఏది చెబితే ఆది మోదీ చేస్తారని, రైతులు, దేశ ప్రయోజనాల కోసం పనిచేయరని విమర్శించారు.

## వైఎస్ ఫ్యామిలీకి పొలిటికల్ డామేజ్!

ఏం పని అన్నట్టు ఎక్కువమంది కొట్టి పారేస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డికి ఇది పొలిటికల్ గా డ్యామేజ్ చేస్తోంది. ఆపై రాజశేఖర్ రెడ్డి కుటుంబ పరువు వీధిన పడుతోంది.. అందుకే ఇప్పుడు ఈ వివాదం పరిష్కరించేందుకు కొంతమంది రంగంలోకి దిగినట్లు ప్రచారం నడుస్తోంది.

**రంగంలోకి కెవిపి..**

రాజశేఖర్ రెడ్డి కుటుంబ సన్నిహితులు అంటే ముందుగా గుర్తొచ్చేది కెవిపి రామచంద్ర రావు. రాజశేఖర్ రెడ్డి మెడిసిన్ చదివిన నాటి నుంచి కెవిపితో స్నేహం ప్రారంభం అయింది. రాజశేఖర్ రెడ్డి మరణం వరకు అది కొనసాగింది. కెవిపిని రాజశేఖర్ రెడ్డి ఆత్మతో అప్పట్లో పోల్చేవారు. అయితే రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత కెవిపి రామచంద్రరావు కాంగ్రెస్ పార్టీలోనే ఉండిపోయారు. ఆయన వైసీపీలోకి వెళ్లే ప్రయత్నం చేయలేదు. జగన్మోహన్ రెడ్డి సైతం పిలవలేదు. కానీ ఇప్పుడు రాజశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆస్తి వివాదాల్లో చిక్కుకోవడం.. ఇందులో విజయమ్మ బయటకు రావడంతో ఆ కుటుంబ ప్రతిష్టకు డ్యామేజ్ జరిగింది. అందుకే కెవిపి



కలుగజేసుకున్నట్లు తెలుస్తోంది. జగన్మోహన్ రెడ్డితో ప్రత్యేకంగా భేటీ కూడా అయినట్లు పొలిటికల్ వర్గాల్లో ప్రచారం సాగుతోంది.

**ఉండవల్లి అరుణ్ కుమార్ సైతం..**

ఇంకోవైపు మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ సైతం ఈ విషయంలో ప్రత్యేకంగా కలుగజేసుకున్నట్లు సమాచారం. తెలంగాణలో షర్మిల పార్టీ ఏర్పాటు చేసినప్పుడు ఉండవల్లి అరుణ్ కుమార్ హాజరయ్యారు. తన స్నేహితుడి కుమార్తెగా ఆశీర్వదించారు. రాజశేఖర్ రెడ్డి ప్రోత్సాహంతోనే తాను రెండుసార్లు రాజమండ్రి ఎంపీ అయినట్లు అదే వేదికపై గుర్తు చేశారు. ఉండవల్లి అరుణ్ కుమార్ మాటల్లో రాజశేఖర్ రెడ్డి పై ఉన్న ఫేవర్ కనిపిస్తుంది. ఆయన జగన్మోహన్ రెడ్డికి శ్రేయోభిలాషి గానే చెప్పుకుంటారు. రాజశేఖర్ రెడ్డి పై ఉన్న అభిమానంతో ఇప్పుడు ఆ కుటుంబంలో జరుగుతున్న పరిణామాలతో ఉండవల్లి అరుణ్ కుమార్ సైతం బాధపడినట్లు తెలుస్తోంది. ఆయన సైతం రంగంలోకి దిగినట్లు సమాచారం. ప్రస్తుతం కెవిపి తో పాటు ఉండవెల్లి జగన్మోహన్ రెడ్డితో చర్చలు జరుపుతున్నట్లు పొలిటికల్ వర్గాల్లో టాక్ నడుస్తోంది.

**రోజురోజుకు జగడం..**

ప్రస్తుతం వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబ వ్యవహారం ముదిరిపాకనపడుతోంది. ఒకవైపు వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసు.. ఇంకోవైపు రాజశేఖర్ రెడ్డి కుటుంబంలో ఆస్తివ్యవహారాలతో.. ఆ కుటుంబానికి పొలిటికల్ గా డ్యామేజ్ జరుగుతోంది. దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే అందరికీ నష్టం అన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు సన్నిహితులు. వీలైనంతవరకు ఆ వివాదానికి పరిష్కార మార్గం చూపించాలి అనుకుంటున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో?


# తెలుగు రాష్ట్రాల్లో భారీగా పెరగనున్న నియోజకవర్గాలు!

**విభజన చట్టంలో..**

2014లో రాష్ట్ర విభజన జరిగింది. విభజన చట్టంలో నియోజకవర్గాల పెంపు అంశం ఉంది. పునర్విభజన చేపట్టి నియోజకవర్గాలను పెంచనున్నట్లు విభజన చట్టంలో స్పష్టంగా పేర్కొన్నారు. కానీ వివిధ కారణాలతో ఆ ప్రక్రియ జరపలేదు. కానీ తాజాగా కేంద్ర ప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజన చేయాలని ఒక నిర్ణయానికి వచ్చింది. దేశవ్యాప్తంగా లోక్సభ స్థానాలు భారీగా పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం 534 లోక్సభ స్థానాలు ఉన్నాయి. నియోజకవర్గాల పునర్విభజనతో 816 లోక్సభ సీట్లకు పెరిగే అవకాశం ఉంది. ఇక దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో 4,123 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. వాటి సంఖ్య 6185 కు పెరిగే అవకాశాలు ఉన్నాయి.

**ఏపీలో ఇలా..**

ప్రస్తుతం ఏపీలో 175 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. 25 పార్లమెంటు స్థానాలు కొనసాగుతున్నాయి. పునర్విభజనతో అసెంబ్లీ సీట్లు 263 కు పెరిగే ఛాన్స్ కనిపిస్తోంది. పార్లమెంట్ సీట్లు 37 నుంచి 38 వరకు పెరగనున్నాయి. అంటే



అసెంబ్లీ స్థానాలు 83, పార్లమెంట్ సీట్లు ఓ 13 పెరగనున్నాయి. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇది కూటమికి ఎంతో ప్రయోజనకరమని విశ్లేషకులు అభిప్రాయపడుతు న్నారు. నియోజకవర్గాల పునర్విభజన అనేది అధికార పార్టీకి అనుకూలం. ప్రతిపక్షాలకు చెందిన బలమైన నియోజకవర్గాలను విభజించి ఎక్కువగా లాభం పొందుతుంది అధికార పార్టీ. ప్రస్తుతం ఏపీలో కూటమి అధికారంలో ఉంది. తాజా లెక్కల ప్రకారం కొత్తగా ఓ 100 మంది వరకు అవకాశం చిక్కనుంది. ఇప్పటికే కూటమి పార్టీలో నేతలు ఉన్నారు. వారందరికీ ఒక అవకాశం చిక్కే ఛాన్స్ ఉంటుంది.

**తెలంగాణలో ఇలా..**

తెలంగాణ విషయానికి వచ్చేసరికి 117 అసెంబ్లీ స్థానాలు, 17 పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. పునర్ విభజనతో అసెంబ్లీ స్థానాలు 179కి, పార్లమెంట్ సీట్లు 16 కు పెరిగే అవకాశాలు ఉన్నాయి. శాసనసభ స్థానాలు 60, లోక్సభ స్థానాలు 9 పెరుగుతాయని అంచనా. అంటే అదనంగా ఆశావహులకు ఛాన్స్ దక్కినట్టే. ప్రస్తుతం తెలంగాణలో త్రిముఖ పోరు ఉంది. అక్కడ కాంగ్రెస్ వర్సెస్ బిజెపి వర్సెస్ బి ఆర్ ఎస్ గట్టిగానే తలపడుతున్నాయి. అయితే బిజెపితో గులాబీ పార్టీ పొత్తు ఉంటుందన్న ప్రచారం కూడా ఉంది. ఆ రెండు పార్టీలు కలిస్తే కాంగ్రెస్కు నష్టం. అయితే నియోజకవర్గాల పెంపుతో ఆ రెండు పార్టీలు కలిస్తే ఎంతో ప్రయోజనం. అయితే బిజెపి ఒంటరి పోరుకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# ఇవి వాహనాలపై 20శాతం డిస్కౌంట్

రూ.1000 కోట్ల ఆదాయం నష్టమైనా ఈవీ వాహనాలు తీసుకొస్తున్నామని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాలుష్యాన్ని నివారించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులకు ఈవీ వాహనాలపై 20 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని ప్రకటించారు. తెలంగాణ కాలుష్య రహిత రాష్ట్రంగా ఉండాలని ప్రయత్నిస్తున్నామని.. అందుకోసం ఈ ప్రయత్నం తీసుకువచ్చామని మంత్రి పొన్నం తెలిపారు. ఈవీ ఆటోలతోపాటు బస్సులను సైతం తీసుకుని వస్తున్నామన్నారు. నగరాన్ని క్యూర్ చేయాలని ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఈవీ వాహనాలకు సబ్సిడీ ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలోని వివిధ ప్రధాన నగరాలు.. తీవ్ర కాలుష్యంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. వాహనాల నుంచి వెలువడే కాలుష్యం వల్లే ఈ విధంగా తయారవుతున్నాయని ఇప్పటికే పలు అధ్యాయనాల ద్వారా వెల్లడైంది. ఈ నేపథ్యంలో వాహన కాలుష్యాన్ని అరికట్టేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిరు ఢిల్లీ లాగ హైదరాబాద్ కాలుష్యం కావద్దని ఉద్దేశ్యంతో ఈవీ పాలసీ తీసుకొచ్చిందన్నారు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ఈవి పాలసీ తీసుకొచ్చింది..ఈవీ పాలసీ తో జీరో రోడ్ టాక్స్ ,జీరో రిజిస్టేషన్ టాక్స్ మినహాయింపు ఉంటుంది.. దాని ద్వారా దాదాపు వెయ్యి కోట్లు ప్రభుత్వం నష్టపోయిన ఈవీ పాలసీ నీ ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది..ఈవి పాలసీ వచ్చిన తర్వాత ఎలక్ట్రిక్ర వాహనాల వినియోగం భారీగా పెరిగింది.. అందువల్ల ఇటీవల రవాణా శాఖ సమీక్షా సమావేశం లో ప్రభుత్వం ఉద్యోగులకు ప్రోత్సాహం ఇవ్వాలని తయారీ దారులను కోరడం జరిగింది.ప్రభుత్వ సంస్థలకు , హైర్ లేదా డిపా÷-టం÷-మెంట్ లు కొనుగోలు చేస్తే ఈవీ వాహనాలు కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు..ఈవి వాహనాలకు అన్ని ప్రాంతాల్లో ఈవి ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగింది..కంపెనీ దారులు ప్రభుత్వ ఉద్యోగులకు 10-20 శాతం వారు డిస్కౌంట్ ఇస్తారు.. మహేంద్ర ఎలెక్ట్రిక్స్, ఆథర్ ఎనర్జీ, గ్రావిటన్ మోటార్స్,ఓలా తో పాలు పలు కంపెనీలు ముందుకు వస్తున్నాయి..క్యూర్ ఏరియా లో ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి.. క్యూర్ ఏరియా లో డీజిల్ ఆటో లు కూడా రిట్రైరోఫిట్ గా మార్చి నడపాలని నిర్ణయం తీసుకుంది.. రెడ్కో ద్వారా కూడా ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది.. ఆర్థిక మంత్రికి శాసన మండలి లో చెప్పడం జరిగింది.. ప్రజా ప్రతినిధులు ఈవి వాహనాలకు లోన్ తీసుకునేలా చెప్పడం జరిగింది.. ముందుగా ఉద్యోగులకు ప్రథమ పౌరుడు సిఎస్ ,ఉద్యోగ సంఘాల నాయకులు ఈవీ వాహనాన్ని బుక్ చేసుకుంటున్నారని మంత్రి తెలిపారు. 15 సంవత్సరాలు దాటిన వాహనాలు స్క్రాపేజీ కి పంపిస్తున్నాం.. రవాణా శాఖ లో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నాం.. తెలంగాణ లో నిన్న వాహన్ పోర్టల్ లోకి చేరాం.. వాహనాన్ని కొనుగోలు చేసినప్పుడు షో రూమ్ లోనే రిజిస్టేషన్ చేసుకునే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి చేరాలంటే ఉద్యోగులే వారధిగా ఉంటారని అన్నారు.

# హస్తం వదిలి గులాబీ గూటికి!

(మొదటి పేజీ తరువాయి)

అధికారికంగా ప్రకటించేందుకు సిద్ధపడినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో తనకు ఎదురైన అనుభవాలు, అవమానాలు అభిమానులతో పంచుకొని తన నిర్ణయం ప్రకటిస్తారని సమాచారం. దశాబ్దాల కాంగ్రెస్ పార్టీ అనుబంధాన్ని తెంచుకొని గులాబీ పార్టీలో చేరే నిర్ణయం ప్రకటిస్తారని కూడా పొలిటికల్ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

**కొద్ది రోజుల కిందట రాజీనామా..**

కొద్ది రోజుల కిందట కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు జీవన్ రెడ్డి. గత కొంతకాలంగా జగిత్యాల నియోజకవర్గం విషయంలో జరుగుతున్న పరిణామాలతో తీవ్ర మనస్తాపంతో ఉన్నారు. ముఖ్యంగా గులాబీ పార్టీ ఎమ్మెల్యే సంజయ్ ను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అభ్యంతరాలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మాత్రం పరిగణలోకి తీసుకోలేదు. అందుకే పార్టీని వీడడం మేలన్న నిర్ణయానికి వచ్చారు. అయితే కాంగ్రెస్ పార్టీకి



రాజీనామా చేసిన తర్వాత జీవన్ రెడ్డికి గులాబీ పార్టీతో పాటు బిజెపి నుంచి ఆహ్వానాలు అందాయి. అయితే బిఆర్ఎస్ వైపే ఆయన మొగ్గు చూపుతున్నట్లు స్పష్టమవుతోంది. ఇప్పటికే ఆయన కెసిఆర్ తో పాటు కేటీఆర్ తో భేటీ అయినట్లు కూడా ప్రచారం నడిచింది. గులాబీ పార్టీలోకి వస్తే సముచిత స్థానం కల్పిస్తామని వారు ఇచ్చిన హామీకి జీవన్ రెడ్డి సంతృప్తి చెందినట్లు తెలుస్తోంది.

**చివరివరకు కాంగ్రెస్ ప్రయత్నం...**

అయితే జీవన్ రెడ్డి విషయంలో కాంగ్రెస్ పార్టీలో భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. అయితే ఆయన సీనియారిటీని, సిన్సియారిటీని పరిగణలోకి తీసుకున్న కాంగ్రెస్ హై కమాండ్ అంత సులువుగా వదులుకునేందుకు ఇష్టపడలేదు. అందుకే మంత్రి శ్రీధర్ బాబుతో పాటు ఎమ్మెల్యేలను ఆయన వద్దకు పంపించింది. కానీ ఆయన మెత్తబడలేదు. అయితే తుదిగా తెలంగాణ పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ రంగంలోకి దిగారు. జగిత్యాలలో జీవన్ రెడ్డి నివాసంలో ఆయనతో చర్చలు జరిపారు. కాంగ్రెస్ పార్టీలో తనకు ఎదురైన అవమానాలను గుర్తించుకొని జీవన్ రెడ్డి తన ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా నిర్ణయాన్ని కట్టుబడి ఉన్నానని తేల్చి చెప్పినట్లు సమాచారం. మొత్తానికి అయితే నాలుగు దశాబ్దాల కాంగ్రెస్ పార్టీతో ఉన్న అనుబంధాన్ని తెంచుకుంటున్నారు జీవన్ రెడ్డి. ఈరోజు బీఆర్ఎస్ లో చేరుతున్నట్లు కూడా ప్రకటించనున్నారు.

# పంచముఖి ఆలయంలో 108 సార్లు హనుమాన్ చాలీసా



**మందమర్రి, మార్చి 24 (క్రైమ్ మిర్రర్) :** పట్టణంలోని పాలచెట్టు ప్రాంతంలో గల పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం హనుమాన్ మాలధారులు భక్తి శ్రద్ధలతో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఉదయం నుంచే స్వామివారి నామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణ చైతన్య ఆచార్య మాట్లాడుతూ భక్తి భావంతో హనుమంతుడిని ఆరాధిస్తే కోరికలు నెరవేరుతాయని తెలిపారు. ప్రతి ఏడాది సుమారు 800 మంది భక్తులు ఈ ఆలయంలో మాలధారణ చేస్తారని, దీక్షలో ఉన్న వారికి నిత్యాన్నదానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మార్చి 27న నిర్వహించనున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. కార్యక్రమంలో మాలధారులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.




# మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి : జిట్ట నగేష్

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస వేతనం మున్సిపల్ కార్మికులకు అందించాలని, గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ జరిపే చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెలుతున్న కార్మికుల డి.సి.యం ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ సభ్యులు పాల లక్ష్మయ్య, జిల్లా కమిటీ సభ్యులు మేడి శోభ,జనపాల జ్యోతి,యమున, అండాలు, ధనలక్ష్మి,వరమ్మ, కిషన్, శేఖర్,రమణ, నరేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మెల్ అకాడమీలో అట్టహాసంగా గ్రాడ్యుయేషన్ డే

**యుకేజీ చిన్నారులకు పట్టాల ప్రధానం**

**ముఖ్య అతిథిగా బిషప్ జోసఫ్ తచ్చా పరంబత్**




**మందమర్రి, మార్చి 24: (క్రైమ్ మిర్రర్) :** మందమర్రి స్థానిక కార్మెల్ అకాడమీలో 'మినీ కార్మెల్ డే', 'గ్రాడ్యుయేషన్ డే' వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిషప్ జోసఫ్ తచ్చా పరంబత్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందిస్తున్న కార్మెల్ పాఠశాల విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రాథమిక విద్యను పూర్తి చేసిన యుకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. గ్రాడ్యుయేషన్ గౌన్లు ధరించి చిన్నారులు పట్టాలు అందుకుంటున్న దృశ్యం ఆకట్టుకుంది. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. వివిధ నృత్యాలు, కళారూపాలతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణ తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మెల్ అకాడమీ డైరెక్టర్ ఫాదర్ జేవిఆర్ రెక్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ కొరతతో సామాన్యుల బతుకు భారమైతే కేంద్రానికి పట్టదా? : ఎమ్మెల్సీ తాతా మధుసూదన్




**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** రాష్ట్రంలో నెలకొన్న తీవ్రమైన గ్యాస్ సిలిండర్ల కొరతను నిరసిస్తూ, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ నేడు అసెంబ్లీ ముందరి గన్ పార్క్ వద్ద నిరసన చేపట్టారు. చేతిలో గ్యాస్ సిలిండర్ల ప్లకార్డులు పట్టుకుని, ప్రభుత్వాల వైఖరికి వ్యతిరేకంగా పార్టీ శ్రేణులతో కలిసి ఆయన నినదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, "రాష్ట్రంలో గ్యాస్ కొరత వేధిస్తుంటే, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఏమాత్రం సఖ్యత లేదని మండిపడ్డారు. కేంద్రం గ్యాస్ పంపడం లేదని రాష్ట్రం, రాష్ట్రమే సరిగ్గా పంపిణీ చేయలేకపోతోందని కేంద్రం ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుంటూ కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా గ్యాస్ సరఫరాను క్రమబద్ధీకరించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, కృత్రిమ కొరతను సృష్టిస్తూ సామాన్య గృహిణులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. కేంద్రంతో మాట్లాడి గ్యాస్ నిల్వలను తెప్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసిందని, కేవలం ప్రకటనలకే పరిమితమవుతూ ప్రజలను వంచిస్తోందని ధ్వజమెత్తారు. గ్యాస్ దొరక్క హోటళ్లు, చిన్న వ్యాపారులు మూతపడే స్థితికి వచ్చారని, గృహ వినియోగదారులు నెలల తరబడి వేచి చూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇద్దరు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తుంటే సామాన్యుడు బలిపశువు అవుతున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.




# తడి పొడి చెత్త నిర్వహణపై వాత్సల్య కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల పరిధిలోని గంగసానిపల్లి ముత్తిరెడ్డిగూడెం గ్రామం నందు తెలంగాణ నేషనల్ గ్రీన్ క్రాప్స్ ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ క్షేత్ర పర్యటన ప్రోగ్రాంలో భాగంగా ఘన వ్యర్థాలను వేరు చేయు విధానంపై వాత్సల్య కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే ముత్తిరెడ్డిగూడెంలో ఉన్న ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని సందర్శించారు. తడి, పొడి చెత్త వేరు చేయడం కంపోస్టు ఎరువు తయారీ విధానాన్ని ముఖ్య అతిథులుగా వచ్చిన టి.ఎన్.జి.సి కోఆర్డినేటర్ సూర్య కిరణ్, వాత్సల్య కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మరియు స్వచ్ఛ భారత్ మిషన్ ఎస్.బి.ఎమ్. జిల్లా కోఆర్డినేటర్ మిర్యాల మురళి ఎకో-క్లబ్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ పాల్గొనివివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్ సార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని సూచిస్తూనే తడి చెత్తను పొడి చెత్తను తమ దైనందిన జీవితంలో అనుసరిస్తూ ముందుకెళ్లాలని వివరించారు. ముత్తిరెడ్డిగూడెం సర్పంచ్ రాంపల్లి కృష్ణ ఉప సర్పంచ్ అందే మల్లేష్ లు హాజరై గ్రామ తడి పొడి చెత్తను ఏ విధంగా వేరు చేయాలో మన దైనందిన జీవితంలో దానిని ఏ విధంగా అనువదించుకోవాలో వివరించడం జరిగింది. వాత్సల్య కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ నేషనల్ గ్రీన్ క్రాప్స్ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ క్షేత్ర పర్యటన ప్రోగ్రాంలో భాగంగా, ఈకో క్లబ్ లో భాగంగా మావాత్సల్య కళాశాల విద్యార్థులు పాల్గొని అవగాహన చేసుకున్నారని, మా విద్యార్థులు నలుగురికి మార్గదర్శులుగా అవుతారని హామీ ఇచ్చారు. విద్యతోపాటు ఇలాంటి కార్యక్రమాలు చేసినప్పుడే విద్యార్థులలో నైపుణ్యం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాత్సల్య కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు ప్రభాకర్, మాధవి, శ్రీశైలం, అంజయ్య, రమేష్, శ్రీనివాస్, ముత్తిరెడ్డిగూడెం సర్పంచ్ రాంపల్లి కృష్ణ ఉప సర్పంచ్ అందే మల్లేష్, వార్డ్ సభ్యులు జక్కుల మల్లేష్, కొండమడుగు అశోక్, ముత్తిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి కంచుగల్ల కృష్ణయ్య తోపాటు ఫీల్డ్ అసిస్టెంట్ పల్లెర్ల కుమార్ మరియు వాత్సల్య కళాశాల విద్యార్థిని విద్యార్థులు, గ్రామ పంచాయతీ సిబ్బంది మొదలైన వారు పాల్గొని తడి చెత్త పొడి చెత్త ఫీల్డ్ ట్రిప్ ను విజయవంతం చేశారు.



## ఉచిత పశు వైద్య శిబిరము

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** వ్యవసాయ మార్కెట్ కమిటీ చిట్యాల వారి ఆధ్వర్యంలో నేరడ గ్రామము నందు ఉచిత పశు వైద్య శిబిరము నిర్వహించడము జరిగినది. ఇట్టి కార్యక్రమము నందు చైర్ పర్సన్ శ్రీమతి నర్రా వినోద మోహన్ రెడ్డి మరియు పాలకవర్గ సభ్యులు, చిట్యాల మండల వెటర్నరి డాక్టర్లు డా వి.అభినవ్ మరియు డా"జే.అమరేందర్ మరియు సిబ్బంది పాల్గొని 58 ఆవులకు 103 గేదెలకు గాలి కుంట వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగినది. 36 పశువులకు వైద్య చికిత్స జరిపి మందులు పంపిణీ చేసినారు. ఇట్టి కార్యక్రమములో సర్పంచ్ మిర్యాల వెంకటేశం రైతులు, కార్యదర్శి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్యాస్ కు ఎందుకు ఎక్కువ వసూలు చేస్తున్నారు..!

### పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్



**క్రైమ్ మిర్రర్, మునుగోడు:** గ్యాస్ కు నిర్ణీత ధర కంటే ఎక్కువ వసూలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు తథ్యం అని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ హెచ్చరించారు. మంగళవారం నాడు ఆయన నల్గొండ జిల్లా మునుగోడు లో గ్యాస్ కు అధికంగా వసూలు చేస్తున్న సాయి దుర్గ గ్యాస్ ఏజెన్సీ కి వారి ని నిలదేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..గరిష చిల్లర ధర కంటే ఎక్కువ వసూలు చేసే గ్యాస్ మాఫియా పై ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎండ లో గ్యాస్ వినియోగదారులను నిరీక్షణ చేయించడం భావ్యం కాదని మాచన రఘునందన్ స్పష్టం చేశారు. గ్యాస్ తమకు డోర్ డెలివరీ కావడం లేదు, అధికంగా వసూలు చేస్తున్నారు. అని పలువురు ఆరోపణ చేయగా వారి నుంచి లిఖిత పూర్వక ఫిర్యాదు తీసుకున్నారు. గ్యాస్ డెలివరీ సమయం లో తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని రఘునందన్ వినియోగదారులకు స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఓ వరం

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



**కూకట్ పల్లి, మార్చి 24 (క్రైమ్ మిర్రర్):** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఓ వరం అని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ లో నివాసం ఉంటున్న పోశాల రాజు తండ్రి, అజ్మీర్ తల్లి తీవ్ర అనారోగ్యంతో గురై సమస్యతో బాధపడుతూ హాస్పిటల్లో చికిత్స పొందారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఆయనకు సహాయం అందించేందుకు వెంకటేశ్వర నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందుల శివకుమార్ ను సంప్రదించగా, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీనికి సంబంధించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకూ వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. ఈ చెక్కును గొట్టిముక్కల వెంకటేశ్వరరావు చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంబంధిత సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పోశాల రాజు, అజ్మీర్ లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కీ, మందుల శివకుమార్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు, ప్రధాన కార్యదర్శి రఘుగౌడ్, కోశాధికారి శంకర్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దళితుల హక్కులపై పాలకుల పంజా గర్జించిన జగిత్యాల జిల్లా మహాసభ...!




**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** రాజ్యాంగ ఫలాలు దక్కడం లేదు.. వరంగల్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి: బోయిని అశోక్ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు గడిచినా, దళితులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు నేటికీ అందని ద్రాక్షగానే మిగిలాయని( ఏ ఐ డి ఆర్ ఎం) జాతీయ నాయకులు బోయిని అశోక్ నిప్పులు చెరిగారు. మంగళవారం జగిత్యాలలో నిర్వహించిన దళిత హక్కుల పోరాట సమితి ( డి హెచ్ పి ఎస్) రెండో జిల్లా మహాసభలో ఆయన పాలక ప్రభుత్వాల తీరును ఎండగట్టారు.?అణచివేత ఆగడం లేదు: తరతరాలుగా వివక్ష, అంటరానితనం, దోపిడీకి గురవుతున్న దళితులకు నేటికీ న్యాయం జరగడం లేదని మండిపడ్డారు.?వ్యాపారీకరణను అడ్డుకోవాలి: విద్య, వైద్య రంగాలను వ్యాపార వస్తువులుగా మార్చి పేదలకు దూరం చేస్తున్నారని, దీనిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.?వరంగల్ శంఖారావం: ఏప్రిల్ 17, 18 తేదీల్లో వరంగల్‌లో జరిగే రాష్ట్ర మహాసభలకు దళిత బిడ్డలు వేల సంఖ్యలో కదిలిరావాలని పిలుపునిచ్చారు.

- ఎస్సీ నిధులు దారి మళ్లించొద్దు: తాళ్లపల్లి లక్ష్మణ్ దళితుల ఆర్థిక అభివృద్ధి కోసం ఎస్సీ ఉప ప్రణాళిక నిధులను ఖచ్చితంగా అమలు చేయాలని, స్వయం ఉపాధి పథకాలను వెంటనే పట్టాలెక్కించాలని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్ డిమాండ్ చేశారు.
- జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం:
- ఈ మహాసభలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
- అధ్యక్షులు: మునుగురి హనుమంతు
- ప్రధాన కార్యదర్శి: ఇరుగురాల భూమేశ్వర్
- కోశాధికారి: రాజయ్య
- ఈ కార్యక్రమంలో సురేష్, ప్రవీణ్, మైసయ్య, శేఖర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ లో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిజెపి జెండా ఎగరవేయడం ఖాయం... ఏ.గోపాలరావు



**కూకట్ పల్లి, మార్చి 24 (క్రైమ్ మిర్రర్) :** హైదరాబాద్ మహానగరంలో మూడు కార్పొరేషన్లలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని శేరిలింగంపల్లి బిజెపి సీనియర్ నాయకులు ఏ గోపాలరావు అన్నారు. మంగళవారం ఆయన నివాస కార్యాలయంలో మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందిస్తున్న సుపరిపాలన తమ గెలుపుకు దోహదపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలలో యుద్ధ వాతావరణం నెలకొన్న భారతదేశ ప్రజలు ఎలాంటి ఒత్తిడి కి లోను కాకుండా ప్రశాంతంగా ఉండడానికి ప్రధాన కారణం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశీ విధానమే అన్నారు. రాష్ట్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి లు కేంద్ర ప్రభుత్వం నుండి తెచ్చిన నిధులతోనే రాష్ట్ర ప్రభుత్వం మనుగడ కొనసాగిస్తుందన్నారు. వృద్ధుల పింఛన్లు మొదలుకొని, రేషన్ బియ్యం, 14 సంవత్సరాలు ఉండిన బాలికలకు క్యాన్సర్ టీకాలు, తెలంగాణ పసుబోర్డు ఏర్పాటు, లాంటి కేంద్ర పథకాలు తెలంగాణ రాష్ట్రానికి అందుతున్నాయని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గంలోని అత్యధిక కార్పొరేటర్ స్థానాలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. 2029 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని అన్నారు.

## శ్రీ రామ నవమి మహోత్సవాలకు బండి రమేష్‌కు ప్రత్యేక ఆహ్వాన పత్రిక అందజేత

**బాలానగర్, మార్చి 24 (క్రైమ్ మిర్రర్) :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భరత్ నగర్ కాలనీ శ్రీ హరి హార క్షేత్ర దేవస్థానంలో ఈ నెల 27న జరగనున్న శ్రీ రామనవమి మహోత్సవాలను పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కార్యాలయానికి ఆలయ కమిటీ సభ్యులు, భరత్ నగర్ వెల్ఫేర్ కమిటీ ప్రతినిధులు కలిసి వెళ్లి, వారికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే శ్రీ రామ నవమి పర్వదినాన జరిగే ప్రత్యేక పూజలు, కార్యక్రమాల్లో పాల్గొని దేవస్థానానికి ఆశీస్సులు అందించవలసిందిగా వినమ్రంగా కోరారు. ఈ ఆహ్వానాన్ని బండి రమేష్ సానుకూలంగా స్వీకరించి, కార్యక్రమానికి హాజరవుతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మూర్తి, వెంకటపతి రాజు, నాగేంద్రబాబు, బిక్షపతి గౌడ్, అలాగే భరత్ నగర్ వెల్ఫేర్ కమిటీ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, నాగేశ్వరరావు, పి. వెంకటేశు మరియు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. భరత్ నగర్ కాలనీలో జరిగే శ్రీ రామ నవమి మహోత్సవాలు ప్రతి సంవత్సరం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించగా, ఈ ఏడాది మరింత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.




## రన్ ఫర్ జీసస్ బ్రోచర్ విడుదల

**కోదాడ మార్చి 24 క్రైమ్ మిర్రర్:** గుడ్ ఫ్రైడే ఈస్టర్ పండగల సందర్భంగా ప్రతి సంవత్సరం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ట్రెజరర్ ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గం కలిసికట్టుగా ఘనంగా ర్యాలీ ఏర్పాటు చేస్తున్నారు ఈ సందర్భంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమ బ్రోచర్ విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోర్ కమిటీ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్, డిసిప్లిన్ కమిటీ చైర్మన్, రెవ. డాక్టర్ వి యేసయ్య, వైస్ చైర్మన్ గుడిబండ ఎషయ్య, కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ అధ్యక్షులు బ్రదర్ రామారావు, గౌరవ సలహాదారు డేవిడ్ రాజారావు వర్క్ ఇన్ ప్రెసిడెంట్ రమేష్, శ్రీనివాసగౌడ్, సెక్రటరీ కొర్నేలీ, పాస్టర్ పాలు చారి, మోతే ప్రెసిడెంట్ లాజర్, పాస్టర్ యూత్ అధ్యక్షులు సురేష్, పాస్టర్ రూపస్య నాయక్ తదితరులు పాల్గొన్నారు

## వెంగళాయిపేటలో గాలికుంటు నివారణ వ్యాధి టీకాలు



**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి:** జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండలం వెంగళాయిపేట గ్రామంలో సర్పంచ్ మోకెనపెల్లి గోపాల్ గారి ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డాక్టర్ హేమలత పాల్గొని ఆవులకు గేదెలకు గాలి కుంట వ్యాధి నివారణ టీకాలు వేసి రైతులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు శ్రీరాం నర్సయ్య, మాజి ప్రజా ప్రతినిధులు కడారి సుప్రియ-తిరుపతి, కర్ణాకర్, రాజిరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## జాతీయ సదస్సులో ప్రతిభ కనపరిచిన భాను కిరణ్

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 24(క్రైమ్ మిర్రర్)::** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన డాక్టర్ శికిలమెట్ల భాను కిరణ్ జాతీయ స్థాయి వైద్య సదస్సులో మెరిశారు. ఏపీలోని కాటూరి మెడికల్ కళాశాలలో నిర్వహించిన నేషనల్ కాన్ఫరెన్స్‌లో, కమ్యూనిటీ మెడిసిన్ విభాగం నుండి ఆమె చేసిన పోస్టర్ ప్రెజెంటేషన్‌కు ద్వితీయ బహుమతి లభించింది. ప్రస్తుతం ఆమె ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాలలో పీజీ చదువుతున్నారు. కళాశాలకు కీర్తి తెచ్చినందుకు గాను ప్రిన్సిపల్ డాక్టర్ ఆలపాటి ఏడుకొండలరావు, అధ్యాపకులు ఆమెను అభినందించారు. తన కుమార్తె సాధించిన విజయం పట్ల తండ్రి వెంకటేశ్వర్లు, తల్లి విజయ హర్షం వ్యక్తం చేశారు.



# నీటి యుద్ధాలు రాకముందే మేల్కొందాం



## హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్

### జలవనరుల పరిరక్షణ అందరి బాధ్యత

### నగరంలో గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణ వేగవంతం

### జేఎన్‌టీయూలో ఘనంగా వరల్డ్ వాటర్ డే వేడుకలు

**కూకట్ పల్లి, మార్చి 24 (క్రైమ్ మిర్రర్) :** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చమురు (ఆయిల్) కోసం యుద్ధాలు జరుగుతున్నాయని, భవిష్యత్తులో నీటి కోసం యుద్ధాలు వచ్చే ప్రమాదం ఉందని, ఆ పరిస్థితి రాకముందే మనం మేల్కోవాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. సోమవారం జేఎన్‌టీయూలో ఇండియన్ సొసైటీ ఆఫ్ జియోమేటిక్స్ – హైదరాబాద్ చాప్టర్, ఓపెన్ జియోస్పేషియల్ కన్సార్టియం సంయుక్తంగా నిర్వహించిన 'వరల్డ్ వాటర్ డే' ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

**పెరుగుతున్న జనాభా..మాయమవుతున్న చెరువులు..**

నగర జనాభా 2050 నాటికి 3 కోట్లకు చేరుకునే అవకాశం ఉన్నందున, అందుకు తగ్గట్లుగా జలవనరులను కాపాడుకోవాలని రంగనాథ్ కోరారు. ఎన్ ఆర్ ఎస్ సీ డేటా ప్రకారం 1975 నుండి 2023 మధ్య కాలంలో నగరంలో 61% చెరువులు మాయమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. 1300 చెరువుల్లో 700 పూర్తిగా కనుమరుగయ్యాయని, ఉన్న వాటిలో 60% కబ్జాకు గురయ్యాయని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుచూపుతో చేపట్టిన గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణలో భాగంగా.. మొదటి దశలో 6 చెరువులు, రెండో దశలో మరో 18 చెరువులను హైడ్రా ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు.

**కబ్జాలపై ఉక్కుపాదం**

గతంలో ఆక్రమణల తొలగింపు ఉత్తర్వులు కేవలం కాగితాలకే పరిమితమయ్యేవని, కానీ నేడు హైడ్రా క్షేత్రస్థాయిలో కఠినంగా అమలు చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. "మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ తొలగింపు ద్వారా 14 ఎకరాలకు కుంచించుకుపోయిన తమ్మిడికుంట చెరువును తిరిగి 29 ఎకరాలకు విస్తరించాం. దీనివల్ల అందరికీ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లపై స్పష్టమైన అవగాహన వచ్చింది. నేడు రియల్టర్లు ఆక్రమిత భూముల్లో నిర్మాణాలు చేయడానికి, ప్రజలు కొనుగోలు చేయడానికి భయపడుతున్నారంటే అది హైడ్రా చర్యల ఫలితమే" అని ఆయన పేర్కొన్నారు.

**పర్యావరణ హిత నగరం దిశగా**

బడా బాబుల ఆక్రమణల నుండి సుమారు 1350 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడామని, ప్యాట్నీ నాలా, అమీర్‌పేట వంటి ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించి వరద ముప్పును తప్పించామని కమిషనర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూ వీసీ ప్రొ. టి. కిషన్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొ. జీవీ నరసింహారెడ్డి, జీపీబీఏఏఎస్ ఆర్ ఐ డైరెక్టర్ డా. కె. మృత్యుంజయ రెడ్డి, ప్రొఫెసర్లు టి. విజయలక్ష్మి, వి. హిమబిందు మాట్లాడుతూ తాగునీటి వనరులను కాపాడుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. కబ్జాల తొలగింపు, చెరువుల పునరుద్ధరణలో హైడ్రా చేస్తున్న సాహసోపేతమైన కృషిని వారు ఈ సందర్భంగా అభినందించారు.



# నిరుపేదల ఆరోగ్యానికి భరోసా సీఎం రిలీఫ్ ఫండ్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని బాలాపూర్ డివిజన్ లో అనారోగ్యానికి గురై చికిత్స పొందిన కుళ్ళ జంపయ్య కు 40, 000, దేవరత్ నందిని కి 60, 000 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదల ఆరోగ్యానికి భరోసాగా సిఎం సహాయనిది అండగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో లబ్దిదారులకు బాలాపూర్ లో చెక్కులు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బలింగని జంగయ్య, కోలన్ తిరుపతి రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, సామ భాస్కర్ రెడ్డి, సిరిగని సాయి, గిరి ముదిరాజ్, మసూద్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎంపీడీవో కార్యాలయం నందు సర్పంచులకు సన్మాన కార్యక్రమం

### మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఆర్.రామాంజనమ్మ.

**తుగ్గలి:** మండల కేంద్రమైన తుగ్గలిలో గల స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గ్రామ సర్పంచులకు బుధవారం రోజున ఉదయం 11 గంటలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తుగ్గలి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఆర్.రామాంజనమ్మ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు సంబంధించిన సర్పంచుల పదవీకాలం మరికొద్ది రోజులలో పూర్తవుతున్న సందర్భంగా వారు నిలిచి గెలిచి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ మండల పరిధిలోని గల 23 గ్రామాల సర్పంచులకు తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్,డిప్యూటీ ఎంపీడీవోలు శ్రీహరి,మారుతి ప్రసాద్ మరియు పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలియజేశారు.



# రైతు భరోసా నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం

### రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాని లక్ష్యం

### ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, మార్చి 24 (క్రైమ్ మిర్రర్) :** రైతు భరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ గుడ్ విల్ హోటల్ చౌరస్తా వద్ద డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లతో కలిసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ రైతును రాజు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియచేసారు. మొదటి విడతలో భాగంగా ఎకరం వరకు వ్యవసాయ భూమి ఉన్న 70 లక్షల రైతుల ఖాతాల్లో రూ. 3,590 కోట్ల నగదు జమ కానుందని అన్నారు. మూడు విడతల్లో రైతు భరోసా నిధులు విడుదల చేసేందుకు ప్రభు త్వం నిర్ణయించ్చిందని తెలియచేసారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ముసాపేట్ నివాసానికి ఆర్థిక సహాయం

### టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, మార్చి 24 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గంలోని ముసాపేట్‌కు చెందిన మంగళగిరి చక్రధర్ తీవ్ర అనారోగ్యానికి గురై పేరాలసిస్ సమస్యతో బాధపడుతూ నారాయణ హాస్పిటల్‌లో చికిత్స పొందారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయనకు సహాయం అందించేందుకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావును సంప్రదించిన చక్రధర్ కుటుంబ సభ్యులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంగళగిరి చక్రధర్ వైద్య చికిత్స కోసం రూ. 60,000/- (అక్షరాల అరవై వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు.ఈ చెక్కును బండి రమేష్ చేతుల మీదుగా కూకట్ పల్లి ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చక్రధర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా చక్రధర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, సాయి బాబు, సాయి తులసి, సాయి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయం, స్థానిక నాయకుల సహకారం బాధితులకు ఎంతగానో ఉపశమనం కలిగిస్తున్నాయి.

# ఐదేళ్ల చిన్నారిపై ఇద్దరు మైనర్ల లైంగిక దాడి

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** అందమైన బాల్యం బుగ్గిపాలవుతుంది . కామాంధుల దారుణాలకు బలైపోతుంది. పసి మొగ్గలను చిదిమేస్తున్నారు కామంతో కళ్ళు మూసుకుపోయిన పురుషులు. వయసుతో సంబంధం లేకుండా వృద్ధుల దగ్గర నుండి మైనర్ బాలురవరకు బాలికలపై అత్యాచారాలకు పాల్పడుతున్నారు. అనునిత్యం ఇలాంటి ఘటనలు హానికరమైన సమాజ పోకడలను తెలియజేస్తున్నాయి. తాజాగా మహాదేవపూర్ మండలంలో ఐదేళ్ల బాలికపై ఓ కామాంధుడు అత్యాచారయత్నానికి పాల్పడిన దారుణ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే..కాటారం డివిజన్ పరిధిలోని మహదేవపూర్ ప్రాంతంలో ఇంటిముందు ఆడుకుంటున్న చిన్నారిని ఎత్తుకెళ్లి బాలురు పక్కన ఉన్న పార్కులోకి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డారు. తీవ్ర అస్వస్థతకు గురైన బాలికను దల్లిదండ్రులు చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని పోక్సో కేసు నమోదు చేశారు.



క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

# సామాజిక సేవకులను గుర్తించడం స్వచ్ఛంద సంస్థల బాధ్యత

## ఏనుగు నరసింహారెడ్డి ఐఏఎస్.. మరుగునపడిన స్వచ్ఛంద సేవకులను గుర్తించిన విపంచి ఫౌండేషన్





**కుత్బుల్లాపూర్, మార్చి 24 (క్రైమ్ మిర్రర్):** హైదరాబాదు లోని రవీంద్ర భారతి లో బాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యం తో విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ ఉగాది 2026 పురస్కారాల కార్యక్రమాన్ని విపంచి ఫౌండేషన్ అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి తెలంగాణ భాషా సాంస్కృతిక సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ఐఏఎస్, ముఖ్యఅతిథిగా హాజరై, అవార్డు గ్రహీతలకు ఉగాది పురస్కార పత్రం, మెమెంటో, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ వివిధ రంగాలలో కృషి చేసిన వారిని గుర్తించి వారికి అవార్డు ఇవ్వడం వలన వారు అధిక ఉత్సాహంగా పనిచేస్తారని వారు అన్నారు. విపంచి ఫౌండేషన్ ద్వారా చేయడం ఎంతో అభినందనీయమని, ఫౌండేష చేస్తున్న పలు సేవలను ఈ సందర్భంగా వారు ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాలలో ఉంటూ సేవలు చేస్తున్న పలు రంగాలకు చెందిన వ్యక్తులను, సంస్థలను గౌరవించడం ఎంతో శుభపరిణామం అని వారు తెలిపారు. వివిధ రంగాలలో నిష్ణాతులైన ఉద్దండులను ఒకే వేదికపై చేర్చడం ఫౌండేషన్ కృషి అనిర్వచనం అని వారు పేర్కొన్నారు.

### వివిధ రంగాలలో కృషిచేసిన అవార్డు గ్రహీతలు

ఆచార్య ఏ ఏ ఎన్ రాజు - జీవన సాఫల్య పురస్కారం, చలపాక ప్రకాష్ -సాహిత్యం, తొర్ర రమేష్ - పాత్రికేయ రంగం, రాయపోలు అనంతనారాయణ - విద్య, దాయం ఝాన్సీ రాజిరెడ్డి - గ్రామీణ గ్రంథాలయం, దేవిన శ్రీనివాస్ - కళా రంగం వీరికి ముఖ్య అతిథి ఏనుగు నరసింహారెడ్డి చేతుల మీదుగా పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజీ బాలా చారి మాట్లాడుతూ మరుగున పడుతున్న గ్రామీణ కళలను తట్టి లేపుతూ, గ్రామాలకు ఊతం ఇస్తున్న విపంచి ఫౌండేషన్ ను వారు కొనియాడారు. "స్టార్ట్ లైబ్రరీ సేవ్ లైబ్రరీ " అనే నినాదంతో గ్రామ గ్రామాన గ్రంథాలయాల ఏర్పాటు కోసం పరితపిస్తున్న విపంచి ఫౌండేషన్ వారు ప్రశంసించారు.పోలోజు రాజు, వెంకటాచారి, నకిరేకంటి సతీష్, పాందు లు పాటలు పాడి సభికులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ గాదె వినోద్ రెడ్డి, కల్లూరి రమేష్, విపంచి ఫౌండేషన్ గౌరవ సలహాదారుడు అందోజు నాగభూషణం, కమిటీ సభ్యులు గడ్డం సత్యనారాయణ, నరసింహ చారి, అనుముల అక్షయ, బూరుగు గోపికృష్ణ, కూరెళ్ల ఉపేందర్, అక్షిత, సాయిచంద్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రగతి నగర్‌లో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహా ఆవిష్కరణ

**కుత్బుల్లాపూర్, మార్చి 24 (క్రైమ్ మిర్రర్):** ప్రగతినగర్‌లోని అలీప్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని మంగళవారం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని పలువురు ప్రముఖులు హాజరై ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన కృషి అమోఘమని కొనియాడారు. తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన పోషించిన పాత్రను స్మరించుకుంటూ, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆచార్య జయశంకర్ విగ్రహ కమిటీ సభ్యులు జి వేణుగోపాలరావు, ఎస్ శివకుమార్, ఎన్ రవికుమార్, ఏ వీర్రాజు, ఎస్ సందీప్, టి ఈశ్వర్ స్థానిక నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మత్తు పదార్దాల జోలికి పోవొద్దు... జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

### విద్యార్థులకు సూచించిన జగద్గిరిగుట్ట సి ఐ వెంకటేశం



**కుత్బుల్లాపూర్, మార్చి 24 (క్రైమ్ మిర్రర్):** మత్తు పదార్థాల పట్ల చిన్ననాటి నుంచే అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశం తెలిపారు. స్థానిక రాజీవ్ గృహకల్ప లోని సంస్కృతి పాఠశాలలో జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తెలిసి తెలియని వయసులో కొందరు మత్తు పదార్థాలకు బానిస అవుతూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీపం కాలుతుందని తెలిసి దానిని ఎవరు ముట్టుకోబోరని, అదేవిధంగా మత్తు పదార్థాల జోలికి కూడా పోవద్దని సూచించారు. సొసైటీలో నకిలీ వస్తువులు ఏ విధంగా అయితే లభ్యమవుతున్నాయో అదే స్థాయిలో మత్తు పదార్థాలు కూడా అందుబాటులో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని నియంత్రించడంలో పోలీస్ శాఖ కట్టు దిట్టమైన చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. యువత మత్తు పదార్థాల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. బాలికలు అన్ని విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తెలిసిన వ్యక్తులైన, తెలియని వ్యక్తులైన తమ పట్ల అనుచితంగా ప్రవర్తించినట్లయితే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. బాలికలకు రక్షణ కోసం షీ టీం లను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. సోషల్ మీడియా ప్రభావానికి అస్సలు గురి కావద్దని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సూచించిన విధంగా సత్ప్రవర్తనతో మెలగాలని సిఐ తెలిపారు. విద్యార్థులు సొసైటీ పట్ల బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు. ఎవరైనా అపాయంలో ఉంటే వారికి తప్పకుండా సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సైలు, కానిస్టేబుళ్లు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపులో పెన్షనర్ల బ్లాక్ డే

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం మార్చి 25న పెన్షన్ వాలిడేషన్ యాక్ట్ 2025 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో పెన్షనర్లు బ్లాక్ డే పాటిస్తూ పెన్షనర్లను వివిధ రకాలుగా విభజించవద్దని గత సంవత్సరం మార్చి 25న పార్లమెంట్ ఆమోదించిన చట్టాన్ని రద్దు పరచాలని మండల తహసీల్దారుల ద్వారా ప్రధానమంత్రి గారికి విజ్ఞాపన పత్రాలని ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య టి వేణు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టి కలెక్టర్ ద్వారా ప్రధానమంత్రి కి వినతి పత్రాన్ని ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలోని పెన్షనర్లు అందరూ ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.



# క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి ..తంబూరి దయాకర్ రెడ్డి







**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని, శారీరక దారుఢ్యాన్ని, మానసిక వికాసాన్ని కలిగిస్తాయని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలో ఖమ్మం, భద్రాది కొత్తగూడెం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవమి సందర్భంగా నాలుగు జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కబడ్డీ క్రీడలలో పాల్గొనడం ద్వారా క్రీడాకారుల మధ్య స్నేహ సంబంధాలు పెంపొందుతాయన్నారు. ఆరోగ్యకర సమాజం కోసం ప్రతి ఒక్కరు క్రీడలను ప్రోత్సహించాలని అన్నారు. నేడు సమాజంలో యువత జీవితంలో అత్యంత ప్రమాదకరంగా మారిన డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల నుండి బయటపడేందుకు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కొడాలి గోవిందరావు, శాఖమూరి రమేష్, వినోద్, మన్నె నరేష్, ఉప సర్పంచ్ మద్దినేని మహేష్, కాసాని సందీప్, రాయపూడి రోహిత్, దోసపాటి చంద్రశేఖర్, మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్ట్

**చౌటుప్పల్, మార్చి 24, క్రైమ్ మిర్రర్ :** ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి మంగళవారం పిలుపునిచ్చిన నేపథ్యంలో, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్వీ నాయకులను ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ముందస్తు చర్యగా అరెస్టులు చేపట్టారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పక్కన పెట్టి, వాటి అమలుపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని అరెస్టులు చేస్తున్నారని బీఆర్ఎస్వీ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు . ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ నిరంకుశ పాలన కొనసాగుతోందని వారు విమర్శించారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలలో జాప్యం వల్ల పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే బకాయిలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు లింగస్వామి, చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు మలిగే బాలకృష్ణ, మండల నాయకుడు గంగదేవి శివ, మున్సిపాలిటీ నాయకుడు ఊదరి రాకేష్, ఎం.డి. అత్తు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శ్రీరామనవమి ఆహ్వాన పత్రిక అందజేత

**చౌటుప్పల్, మార్చి 24, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్లో శ్రీరామ నవమికి అంగరంగ వైభవంగా జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిని ఆహ్వానిస్తూ మంగళవారం దేవస్థాన అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి, పురపాలక వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్,19 వ వార్డు కౌన్సిలర్ పిల్లల మర్రి మధుసూదన్, దేవాలయ ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం, వర్కాల రవి గౌడ్ లు కలిసి వారికి శ్రీరామ నవమి వేడుకల ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.






## గోల్ తండా జింకలగూడెం గ్రామంలోని ప్రజలకు తాగునీటి సమస్యకు పరిష్కారం

### గ్రేటర్ ఇన్ఫ్రా సి.ఎండి హజ్జి సయ్యద్ మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ సేవా సహకారంతో గ్రామ ప్రజల తాగునీటి సమస్య కు పరిష్కారం



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** తిరుమలాయపాలెం మండలంలోని గోల్ తండా గ్రామపంచాయతీలో గల జింకల గూడెం గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం గ్రేటర్ ఇన్ఫ్రా సి.ఎం.డి.హజి సయ్యద్ మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ ఇమామ్ సహాయం సహకారంతో గోల్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని మంగళవారం జింకలగూడెం గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది.గ్రామంలో తీవ్రంగా ఉన్న వాటర్ ప్రాబ్లమ్‌ను దృష్టిలో ఉంచుకొని బోర్ వేయించగా, ఆ బోర్ విజయవంతంగా నీరు ఇవ్వడం ద్వారా గ్రామస్తులకు పెద్ద ఊరటనిచ్చింది.ఈ సందర్భంగా గోల్ తండా సర్పంచ్ బానోత్ సుజాత అనిల్ కుమార్,గ్రామ ప్రజల తరఫున సయ్యద్ ఇమామ్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో గోల్ తండా సర్పంచ్ బానోత్ సుజాత అనిల్ కుమార్, ఉప సర్పంచ్ షేక్ చందు, చారిటబుల్ ట్రస్ట్ కో చైర్మన్ సయ్యద్ శీలార్,సయ్యద్ ఇమామ్, సయ్యద్ మదార్( డీలర్), షేక్ కరీం, సయ్యద్ మదర్, వార్డ్ నెంబర్- సయ్యద్ జాఫర్, సయ్యద్ హుస్సేన్ తదితర గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు,

# డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి

**టి ఎస్ నాబ్ (తెలంగాణ ఆంటీ నారకోటిక్స్ బ్యూరో ) ఈగాలే టీం ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు పిలుపు**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ పై అవగాహనా సదస్సు**




**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** తిరుమలాయపాలెం మండలంలోని ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం చేపట్టిన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తిరుమలాయపాలెం మండలంలో 4 గ్రామలైన సుబ్లేడు, బీరోలు, పిండిప్రోలు, తిరుమలాయపాలెం గ్రామ పంచాయతీల, పాలకవర్గం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నందు డ్రగ్స్‌పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈగల్ టీం సీఐ శ్రీనివాసరావు, మండల ఎస్సై కూచిపూడి జగదీష్, తహశీల్దార్ లూథర్ విల్సన్, ఎంపీడీఓ షేక్ శీలార్ సాహెబ్, ఎంఈఓ శ్రీనివాసరావు, మండల వ్యవసాయ శాఖ ఏవో నారెడ్డి సీతారామ్ రెడ్డి, ఎక్సైంజ్ సీఐ సాయిబాబా, ఫారెస్ట్ ఆఫీసర్ రామారావు, మండల ప్రభుత్వ వైద్యశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కృపా ఉష శ్రీ, సుబ్లేడు ప్రాథమిక వైద్యశాల డాక్టర్, బి.వసుంధర, ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్లు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, గ్రామపంచాయితీ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, పంచాయతీ సెక్రటరీ లు, ఆశా కార్యకర్తలు, గ్రామపెద్దలు, యువకులు, మహిళలు మరియు విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

**ఈగల్ టీం సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ...**

సమాజాన్ని నాశనం చేస్తున్న డ్రగ్స్ అనే మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఆయన సూచించారు. డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తును అంధకారంలోకి నెడుతుందని, ఒకసారి మత్తు పదార్థాలకు అలవాటు పడితే బయటపడటం చాలా కష్టమని హెచ్చరించారు. చదువుకునే వయస్సులో యువత చెడు అలవాట్లకు బానిసలవకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. సమాజంలో డ్రగ్స్ నిర్మూలన కోసం పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. తహశీల్దార్ లూథర్ విల్సన్ మాట్లాడుతూ... మండలాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. గ్రామాల్లో యువతకు అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహిస్తామని తెలిపారు. యువత చెడు అలవాట్లకు లోనవ్వకుండా చదువు మరియు క్రీడల వైపు మరలాలని సూచించడం జరిగింది.

**మండల అభివృద్ధి అధికారి సిలార్ సాహెబ్ మాట్లాడుతూ...**

డ్రగ్స్ అనే సామాజిక ముప్పు నుండి యువత దూరంగా ఉండాలని, మంచి భవిష్యత్తు కోసం చదువుపై దృష్టి పెట్టాలని మండల అభివృద్ధి అధికారి (ఎంపిడిఓ) సూచించారు. ఈకార్యక్రమని పోలీస్ శాఖ మరియు గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్‌పై అవగాహన సదస్సులో విద్యార్థులు, యువత చెడు అలవాట్లకు లోనవకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు..డ్రగ్స్ వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, కుటుంబాలపై పడే దుష్ప్రభావాలు గురించి సదస్సులో వివరించారు.

**తిరుమలాయ పాలెం ఎస్సై జగదీష్ మాట్లాడుతూ...**

కొంతమంది యువకులు చెడు స్నేహాల కారణంగా మత్తు పదార్థాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్‌కు బానిస అయితే ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు అన్నీ నాశనం అవుతాయని, కేసుల పాలై తమ బంగారు భవిష్యత్తు ను పాడు చేసుకోవద్దని హెచ్చరించారు. యువత తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యువతతో కలిసి డ్రగ్స్‌కు నో చెప్పండి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం అనే ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలో ఎక్కడైనా డ్రగ్స్ విక్రయాలు లేదా వినియోగం జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సుబ్లేడు గ్రామ సర్పంచ్ సంఘబత్తుల స్వాతి సుమన్ రెడ్డి , బీరోలు గ్రామ సర్పంచ్,దేవభిక్షం,తిరుమలాయపాలెం,గ్రామ సర్పంచ్ దారావత్ సుజాత, గ్రామ పాలకవర్గ వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు , ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, యువత, గ్రామ పెద్దలు, మహిళలు..పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సేవకుడు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యని విమర్శిస్తే సహించేది లేదు

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి



**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) మార్చి 24:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు డిసిసి అధ్యక్షులు బీర్ల అయిలయ్యని విమర్శిస్తే సహించేది లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి ఘాటుగా హెచ్చరించారు.మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లలో అధికారంలో లేకపోయినా రాష్ట్రంలో ఏ నాయకుడు కరోనా సమయంలో చేయలేని ప్రజాసేవా ప్రతి గామ గ్రామంలో ఆలేరు నియోజక వర్గ వ్యాప్తంగా గడప గడపకు కూరగాయాలు,నిత్యావసర సరుకులు,మాస్కులు,వాటర్ ప్లాంట్లు,మంచి నీళ్ల క్యాన్లు, ఆంబులెన్సు సౌకర్యం కల్పించిన మంచి మనసున్న నాయకుడు ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గం అభివృద్ధి ప్రధాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య పట్ల అనుచితంగా విమర్శించడం సరికాదని హెచ్చరించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ళ పాలనలో అరకొర నిధులతో సర్పంచులను అప్పుల పాలు చేసి ఆత్మహత్యల పాలు చేసిన ఘనత బిఆర్ఎస్ పాలనది,ఆనాడు కాంగ్రెస్ పార్టీ సర్పంచులు అదే అప్పటి ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి తమ గ్రామాల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరితే లేదని మీరు గ్రామ పంచాయతీ తీర్మాణం ఇచ్చిన ఇవ్వకున్న తమ బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు పనులు ఇస్తామని అవమానించారన్నారు కానీ మన కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీర్ల అయిలయ్య గెలిచిన రెండు ఏళ్ళల్లో ఆత్మకూరు(ఎం) మండలానికి ఇప్పుడు వరకు బిఆర్ఎస్ సర్పంచులుగా గెలిచిన దగ్గర పెట్టిన (అసంపూర్తిగా ఉన్న)పలు అభివృద్ధి పనులకు మంజూరు చేసిన నిధులు ఆత్మకూరు టౌన్ కు 3 కోట్ల 50 లక్షలు,

పల్లెపహాడ్ కు 80 లక్షలు,
లింగరాజుపల్లికి 1.35 లక్షలు,
రాఘవపురంకు 30 లక్షలు,
పుల్లాయిగూడెంకు 30 లక్షలు,
రహీంఖాన్ పేటకు 40 లక్షలు,
ఖప్రయిపల్లికి 40 లక్షలు,
తుక్కాపురంకు 40 లక్షలు,

మొదుగుబావి గూడెంకు 10 లక్షలు,కేటాయించగా ఇంకా ఇంతగా వ్యక్తిగతంగా విమర్శించడం తగదని అంతేగాకుండా గత ఏడాది ప్రస్తుత మండు వేసవిలో కూడా బిక్కేరు వాగు పరిసర ప్రాంత అన్నదాతల కోసం చెరువులు కుంటలు నింపిన అపర భగీరతుడు బీర్ల అయిలయ్య గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని , గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిధులు ఇవ్వకపోగా అధికారుల తో వత్తిడులకు గురిచేసి సొంత డబ్బులతో పనులు చేయించి ఆత్మహత్యలకు గురిచేసింది బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు.ప్రస్తుతం గెలిచిన బిఆర్ఎస్ సర్పంచులు నోరు అదుపులో పెట్టుకొని ఆత్మ పరిశీలన చేసుకొని గౌరవ ప్రధంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యతో కలిసి గ్రామాల అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా అంకితభావంతో పనిచేయాలని పని కట్టుగొని వ్యక్తిగత విమర్శలు చేస్తే మా నాయకులు కార్యకర్తలు తగిన గుణపాఠం చెపుతారు అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి,మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు జన్నాయికోడె నగేష్,సీనియర్ నాయకులు తుమ్మల నర్సి రెడ్డి, మాజీ సర్పంచులు కొమిరెల్లి రాం రెడ్డి,సుబ్బారు వెంకటేశ్వర్లు, దయ్యాల రాజు,కోసన కిష్టయ్య, సుంకిశాల ఎల్లయ్య,ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, కిసాన్ సెల్ అధ్యక్షులు నాగం లక్ష్మా రెడ్డి,మాజీ ప్యాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,మాజీ దేవస్థాన చైర్మన్ గుండేగాని ఐలయ్య,పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు ఎలగందుల శ్రీను , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిత్తర్ల అనిల్,ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేగాని కిరణ్,మండల ఎన్ఎస్యూఐ అధ్యక్షులు యాస సుభాష్ రెడ్డి,ఎన్ఎస్యూఐ పట్టణ అధ్యక్షులు లోడి మహేష్,వార్డు సభ్యులు ఎలగందుల సైదులు, బూడిది శేఖర్,నాయకులు రంగ శ్రీను,కోరే మల్లేష్,ఉగ్గే నరేష్, తవిటి వెంకటేశ్వర్లు,ఎర్ర లింగారెడ్డి,మెట్టు తిర్మల్ రెడ్డి, పాశం అనంత రెడ్డి,దిగోజు శ్రీను, ఎండి జహంగీర్,కొంగరి పరుషరాములు,ధీగోజు సురేంద్ర చారీ,ఎలిమినేటి సురేష్,గడ్డం హరీష్,రాచమల్ల ప్రసాద్,ఏనుగు అరుణ్,గంధం రాము,పైల్ల మహేష్,పాశం మణికంఠ, ఎలగంధుల సాయి,కందడి మధు,ధిగోజు భరత్,తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం వాల్ పోస్టర్, ప్రచార రథంను ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 24(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీరామనవమి రోజున శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం తేదీ శుక్రవారం రోజున అంగరంగ వైభవంగా జరగనున్నది ఈ యొక్క కార్యక్రమము వాల్ పోస్టర్లు, ప్రచార రథం ను ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి . ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ వడ్డేపల్లి రాములు, కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ చైర్ పర్సన్ కు వినతిపత్రం అందజేత

**17 వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిలు**



**చౌటుప్పల్, మార్చి 24, క్రైమ్ మిర్రర్ :** ఎమ్మెల్యే కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల పురపాలక సంఘంలోని 17వ వార్డులో పెండింగ్ లో ఉన్న సీ సీ రోడ్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను పూర్తి చేయాలని కోరుతూ పురపాలక సంఘం చైర్మన్ మోగుదాల పావని-రమేష్ గౌడ్ కి17వ వార్డు కౌన్సిలర్చింతల ఉమామహేశ్వరి-సాయిలు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం సంఘం వైస్ చైర్మన్ గోశిక వినయ్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక-రమేష్ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాదాని గోపాల్, 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.కె యూసఫ్, నాయకులు ఎండీ తాజుద్దీన్, కోట్ల సాయికిరణ్, మాదాని రాధా, ముత్యాల మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మార్చి26న ఇందిరానగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 24:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొనిమార్చి 26వ తేదీ గురువారం రోజు నాడు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కార్యక్రమం మధ్యాహ్నం 12-00 గంటల 00- 21 నిమిషాలకు ఘనంగా నిర్వహించబడునని ఈ పుణ్య కార్యక్రమంలో భక్త జనులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని దర్శించి పుణ్యఫలాన్ని పొందవలసిందిగా శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కమిటీ భక్తులకు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.కార్యక్రమ వివరాలు: ఉదయం ప్రత్యేక పూజలు;శ్రీ సీతారాముల కళ్యాణం;ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుంది అని శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించు భక్తులు తుమ్మల సూజాత-నర్సిరెడ్డి దంపతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భక్తులను ప్రజలను కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో పంతులు చంద్రశేఖర్ శాస్త్రి,బిజెపి జిల్లా నాయకులు తుమ్మల మురలీధర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు




## రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అణచివేత దోరణ అవలంభిస్తుంది

గండిపేట(క్రైం మిర్రర్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అణచివేత దోరణి అవలంభిస్తుందని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. తెలంగాణలో అసెంబ్లీ ముట్టడి పిలుపు నేపథ్యంలో రాజేంద్రనగర్ పోలీసులు బిఆర్ఎస్ నాయకులు నవీన్‌కుమార్, గౌతమ్, ఆదిత్యలను అక్రమంగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. వారు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజాస్వామ్య విరుద్ధ ధోరణి నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా తమ అభిప్రాయాలను వ్యక్తపరచడం ప్రతి ఒక్కరి హక్కు కానీ ప్రభుత్వం ఆ హక్కులను గౌరవించకుండా, ప్రజల సమస్యలపై గళమెత్తుతున్న యువత, నాయకులను అణచివేయడానికి ప్రయత్నించడం చాలా దురదృష్టకరమన్నారు. ఇలాంటి ప్రవెంటివ్ అరెస్టులు ప్రజల్లో భయం సృష్టించి, ప్రతిపక్ష స్వరాలను మూయించేందుకు చేస్తున్న ప్రయత్నం మాత్రమేనన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించకపోయిన ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి ఉద్యమాలను అణచివేయాలని చూస్తుందన్నారు.

## సమస్యలను తెలుసుకోని పరిష్కార మార్గాలు చూపాలి

### మణికొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ



**గండిపేట(క్రైం మిర్రర్):** అధికారులు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోని పరిష్కార మార్గాలు చూపేలా చర్యలు తీసుకోవాలని మణికొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ ఆరోపించారు. గతంలో అనేకసార్లు అధికారులకు ఫిర్యాదులు చేసిన చలనం లేనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో మున్సిపల్ అర్బన్ బయోడైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ అమృతను కలిసి మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నామన్నారు. అంబేద్కర్ భవనం అసంపూర్తిగా ఉందని పూర్తి చేయాలని, బుల్కాపూర్ నాలా, వీధి వ్యాపారస్తుల విక్రయ కేంద్రాల ఏర్పాటు, పందెంవాగు బాక్స్? డ్రైన్‌ల నిర్మాణం, టీం 4 బిల్డర్స్?పై చర్యలు, ఇండ్ల మధ్యలో రెడిమిక్స్? సిమెంట్ ప్లాంట్లకు అనుమతి నిరాకరణ, ట్రాఫిక్ సమస్యలు ఉన్న రహదారుల్లో వైన్‌షాపులకు అనుమతి నిరాకరణ, సమీకృత సమగ్ర మార్కెట్ ఏర్పాటు తదితర అంశాలపై పలుమార్లు స్థానిక అధికారులను కలిసి విన్నవించామన్నారు. ప్రజాసౌకర్యార్ధం సంబంధిత అధికారులు పనులు చేపట్టాలని లేనియడల ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన కార్యక్రమాలు చేపడామని హెచ్చరించారు. అలాగే నెమలినగర్ పార్క్?, పుప్పాలగూడ బాలాజీనగర్‌లోని పి.వి.నర్సింహ్మారావు పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. పార్టీ నాయకులు కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్,బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, యాలాల కిరణ్, భానుచందర్, సుమనళిని, నూకల మంజు, దేవిప్రియ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ అధిక ధరకు అమ్మితే చర్యలు తప్పవు: ఎన్ఫోర్స్మెంట్ డిటి రఘునందన్

**మునుగోడు, మార్చి 24**



**క్రైమ్ మిర్రర్ :** గ్యాస్ కు నిర్ణీత ధర కంటే ఎక్కువ వసూలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు తధ్యం అని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ హెచ్చరించారు.మంగళ వారం మునుగోడులో గ్యాస్ కు అధికంగా వసూలు చేస్తున్న సాయి దుర్గ గ్యాస్ ఏజెన్సీ వారిని నిలదీశారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ.. గరిష్ట చిల్లర ధర కంటే ఎక్కువ వసూలు చేసే గ్యాస్ మాఫియా పై ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎండ లో గ్యాస్ వినియోగదారులను నిరీక్షణ చేయించడం భావ్యం కాదని మాచన రఘునందన్ స్పష్టం చేశారు

# గోవిందాపురం (ఎల్ ) హైస్కూల్ లో స్టెమ్ సెంటర్ ప్రారంభం

### గ్రామీణ విద్యార్థుల్లో శాస్త్ర విప్లవానికి శ్రీకారం

### గ్రామీణ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలకు కొత్త దిశగా అడుగులు






**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ బ్యూరో ):** చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలో బోనకల్ మండలం గోవిందాపురం ఎల్ గ్రామం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్టెమ్ సెంటర్ ప్రారంభోత్సవం మరియు సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ను ఘనంగా నిర్వహించారు.అదే వేదికగా విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించేలా అద్భుతమైన సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా సైన్స్ అధికారి రచ్చా శ్రీనివాసరావు ప్రారంభించి మాట్లాడుతూ పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రాక్టికల్ లెర్నింగ్ ద్వారానే నిజమైన విజ్ఞానం వస్తుంది.ఈ స్టెమ్ సెంటర్ వలన గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తును మార్చే శక్తి కలుగుతుంది అని అన్నారు.ఈ సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు రూపొందించిన రోబోటిక్స్ మోడల్స్ పర్యావరణ ప్రాజెక్టులు ఎలక్ట్రానిక్ మరియు ఎలక్ట్రికల్ మోడల్స్ వాతావరణ మార్పులకు సంబంధించినవి మానవ శరీర నిర్మాణానికి సంబంధించిన ప్రాజెక్టులు వ్యవసాయ పరికరాలకు సంబంధించిన ప్రాజెక్టులు సైన్స్ ఎక్స్‌పెరిమెంట్స్ సందర్శకులను ఆకట్టుకున్నాయి. చిన్నారుల ఆలోచనల్లోని పెద్ద ఆవిష్కరణలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. తదనంతరం చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థ సహకారంతో పాఠశాలలో ఏర్పాటుచేసిన స్టెమ్ సెంటర్ ను గ్రామ సర్పంచ్ మందా కరుణ జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసరావు మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి గ్రామ ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య గ్రామ కార్యదర్శి మురళి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ధనమ్మ తదితరులు కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ "గ్రామీణ విద్యార్థులకు కూడా నగర స్థాయి అవకాశాలు కల్పించడమే లక్ష్యం గా ఈ స్టెమ్ సెంటర్ వారికి కొత్త ప్రపంచాన్ని పరిచయం చేస్తుంది అని తెలిపారు.ఈ సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థులు తమ ఆలోచనలు పరిశోధనలు ప్రజలతో పంచుకోవడం ద్వారా వారి సామాజిక మరియు సృజనాత్మక అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు.అదే విధంగా స్టెమ్ (సైన్స్ టెక్నాలజీ ఇంజనీరింగ్ మాథమాటిక్స్) విద్య ద్వారా విద్యార్థుల్లో సమస్య పరిష్కార నైపుణ్యాలు క్రిటికల్ థింకింగ్ మరియు ఆవిష్కరణ భావన పెరుగుతాయని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ విద్యార్థులకు ఆధునిక విద్యా అవకాశాలు చేరువ కావడంతో పాటు భవిష్యత్తులో శాస్త్రవేత్తలు ఇంజనీర్లు సాంకేతిక నిపుణులుగా ఎదగడానికి బాటలు వేయబడుతాయని వారు ఆకాంక్షించారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం సృజనాత్మకత మరియు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడానికి ఇలాంటి స్టెమ్ సెంటర్ లు దోహదపడతాయని ఈ స్టెమ్ సెంటర్ ఏర్పాటుచేసిన చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థను వక్తలు ప్రత్యేకంగా అభినందించారు . పిల్లలచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఉత్తమ ప్రాజెక్టులకు బహుమతులు అందజేసి విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు రిసోర్స్ పర్సన్ ఉమా శంకర్ క్రై సంస్థ ప్రతినిధులు విజయ్ కుమార్ సురేష్ రేణుక కార్తీక్ కరుణ అరుణ నరసమ్మ గురవమ్మ రాణి లాల్ బి ఉష మౌనిక గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు.

# ఆర్టీసి రక్షణ -కార్మికుల హక్కుల పరిరక్షణకై ఐక్యంగా ఉద్యమించాలి

### - విద్యుత్ బస్సుల విధానంలో మార్పు చేసి వాటిని ఆర్టీసి లకు కేటాయించాలి

### - సిఐటియు జిల్లా అధ్యక్షులు జాజాల రుద్రకుమార్



**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రభుత్వ విద్యుత్ బస్ విధానంలో మార్పులు చేసి వాటిని ఆర్టీసీ లకు ఇవ్వాలని," ఆర్టీసీ రక్షణ -కార్మికుల హక్కుల పరిరక్షణ' కోసం కార్మికులందరూ ఐక్య పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జాజాల రుద్రకుమార్ అన్నారు. రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో ముందు డిపో గేట్ ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ విద్యుత్ బస్సులను ఆర్టీసీ కేటాయించాలని విద్యుత్ బస్ కొనుగోలు, నిర్వహణ, ఆపరేషన్, ఆర్టీసిలె నిర్వహించేలా కేంద్ర ప్రభుత్వ విద్యుత్ బస్ ల విధానంలో మార్పులు చేయాలని డిమాండు చేశారు. కార్మికుల ఉద్యోగ భద్రత,విద్యుత్ బస్ ల విధానాల్లో మార్పు కేంద్ర ప్రభుత్వ విధానంలో మార్పు కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయకపోగా, ప్రయివేటు విద్యుత్ ల ప్రోత్సహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యుత్ బస్ సమకూర్చుకొంటున్నది. విధానంలో జరగకుండా, ఆర్టీసీలు తమ మనుగడ సాగించడం కష్టమని ఉద్యోగులకు ముప్పు వస్తుందన్నారు. విద్యుత్ బస్ ల విధానంలో మార్పు కోసం ఆర్టీసిలోని అన్ని కార్మిక సంఘాలు సమైక్య ఆందోళనకు ముందుకు రావాల్సి వుంటుందని పిలునిచ్చారు. ఎస్ డబ్ల్యూ ఎఫ్ కృష్ణ గారు మాట్లాడుతూ భారతదేశంలో కాలుష్య నియంత్రణ కేవలం ఆర్టీసి బస్ ల స్థానంలో విద్యుత్ బస్ లను తీసుకొని రావడం వల్లనే సాధ్యమవు తుందని ప్రజలను నమ్మించేలాగా ప్రభుత్వాలు ప్రచారం చేస్తున్నాయని దేశంలో మొత్తం వాహనాలు 42 కోట్లు వుంటే, అందులో ద్విచక్ర వాహనాలు 30 కార్లు, జీవులు 5కోట్లు, లారీలు, బస్ లు వంటివి 7 వున్నాయని నీతి అయోగ్ లెక్కల ప్రకారం అందులో బస్సులు కేవలం 1,40,000 మాత్రమే నని ప్రభుత్వం నిజంగా పర్యావరణాన్ని రక్షించాలనుకున్న ఉద్గారాలను తగ్గించాలను కున్నా కూడా వ్యక్తిగత కేంద్ర వాహనాలు తగ్గించి ప్రజారవాణాను అభివృద్ధి చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణ పేరున ఆర్టీసీలను ప్రయివేటు కార్పొరేట్లకు కట్టబెడ్తూ ఆర్టీసీలను నిర్వీర్యం చేస్తున్నారని మండి పడ్డారు. ఆర్టీసీ కార్మికులు 2017 వేతనాలే నేటికి తీసుకుంటున్నారని 2021,2025 వేతన సవరణలు వెంటనే చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ల పున ణోద్ధరణ నీటి మూటలుగానే మిగిలాయని, ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా మహాలక్ష్మి పథకం ద్వారా కార్మికులకు విపరీతమైన పని భారము మోపిందన్నారు. ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున కార్మికులందరికీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఉన్న కార్మికులతో పాటు కొత్త ఉద్యోగాల కల్పన జరగాలనీ కానీ, విద్యుత్ బస్ ల స్కీం అమలులో ఆర్టీసి లకు ఎటువంటి ప్రాధాన్యత లేకుండా చేసి కేవలం దేశీయ, అంతర్జాతీయ ప్రయివేటు పెట్టుబడిదారులకు లాభాల గ్యారెంటీ చేయడంతో పాటు మొత్తం ప్రజా రవాణా సంస్థలను వారికి అప్పచెప్పడాన్ని ఎస్ డబ్ల్యూ ఎఫ్ వ్యతిరేకిస్తున్నదని ఆ పద్ధతిని మార్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రతి లను రంగంలోను వస్తున్న నూతన మార్పు ఆహ్వానిస్తున్నామని ఏ కొత్త ఆవిష్కరణ అయినా ఉపాధిని పెంచేదిగా వుండాలనీ డిమాండ్ చేశారు. సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యు లు పిసికే భాస్కర్, జిల్లా నాయకులు రాజు , మల్లేష్, టీ వెంకటేష్ గౌడ్, డిపో ఉద్యోగులు కార్మికులు చంద్రయ్య, గఫార్, అంజయ్య , రవి, వెంకటేష్, అర్జున్, రాజయ్య, అక్బర్, యాదయ్య , రాము, కిరణ్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

---------

# గౌడ కులస్తుల అభ్యున్నతికి కృషి చేస్తా

### రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్





గండిపేట(క్రైం మిర్రర్): గౌడ కులస్తుల అభ్యున్నతికి కృషి చేస్తానని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. శంషాబాద్ మండల పరిధిలోని తొండుపల్లిలోని ఎంఎస్ గార్డెన్స్‌లో శంషాబాద్ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండల స్థాయి ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గౌడ సోదరుల సంక్షేమానికి, వారి అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, కుల వృత్తిని నమ్ముకున్న వారికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సంఘటితంగా ఉండి కుల అభివృద్ధికి కృషి చేయాలని,న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలోని గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల గౌడ సంక్షేమ సంఘం నాయకులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ముద్దగొని వేణు గౌడ్, దూడల వెంకటేష్ గౌడ్, పతంగి విట్టలయ్య గౌడ్, కళ్లెం నరసింహ గౌడ్, గొరిగే నందరాజు గౌడ్, సరికొండ కర్ణాకర్ గౌడ్, దేవులపల్లి సుధాకర్ గౌడ్, ఎలిజాల భాస్కర్ గౌడ్, బూనేటి శ్రావణ్ గౌడ్, కళాల్ మహేందర్ గౌడ్, వేమా గౌడ్, గొరిగే శేఖర్ గౌడ్, బత్తిన రఘురాం గౌడ్, వెలిజాల సాయినాథ్ గౌడ్, దేవులపల్లి కార్తీక్ గౌడ్, ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గౌడ కుల బాంధవులు పాల్గొన్నారు.

# బీవీఆర్ఐటీ నర్సాపూర్‌లో 'హ్యాక్‌ఫినిటి 2026' ప్రారంభం

- దేశవ్యాప్త విద్యార్థులు ఉత్సాహభరిత పాల్గొన్న వేల
- 126 జట్లు, 500 మంది విద్యార్థులు హాజరు
- 24 గంటల జాతీయ స్థాయి హ్యాకథాన్‌కు శ్రీకారం
- ఆవిష్కరణ, సృజనాత్మకతకు వేదికగా 'హ్యాక్‌ఫినిటి 2026'
- పరిశ్రమ నిపుణుల మార్గదర్శకత్వం
- విద్యార్థుల్లో సమస్య పరిష్కార నైపుణ్యాల పెంపు లక్ష్యం
- AI & డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహణ
- అకాడమిక్--ఇండస్ట్రీ కలయికతో నూతన ఆలోచనలు






నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 24: నర్సాపూర్‌లోని బి.వి.రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో 24 గంటల జాతీయ స్థాయి హ్యాకథాన్ 'హ్యాక్‌ఫినిటి 2026' ఘనంగా ప్రారంభమైంది. మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో దేశం నలుమూలల నుంచి వచ్చిన 126 జట్లకు చెందిన సుమారు 500 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. యువ సాంకేతిక నిపుణుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచన మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడమే ఈ హ్యాకథాన్ ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ డా. కె. లక్ష్మీ ప్రసాద్, ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే హాజరై విద్యార్థులతో సంభాషించి, ప్రాజెక్టుల రూపకల్పనపై సూచనలు అందించారు. ముఖ్య అతిథిగా యునైటెడ్ హెల్త్ గ్రూప్ సంస్థలో అసోసియేట్ డైరెక్టర్‌గా ఉన్న యుగ్ మాలిక్, గౌరవ అతిథిగా క్వెస్ట్ డయాగ్నస్టిక్స్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ డైరెక్టర్‌గా ఉన్న ప్రవీణ్ కుమార్ నంది పాల్గొని విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించారు. అలాగే పరిశ్రమ మరియు అకాడమిక్ రంగాలకు చెందిన జ్యూరీ సభ్యులు విద్యార్థుల ప్రాజెక్టులను మూల్యాంకనం చేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమాన్ని ఏఐ అండ్ డిఎస్ విభాగాధిపతి డా. కె. దశరథ రామయ్య, కన్వీనర్ డా. ఎం. అమరేందర్ రెడ్డి నాయకత్వంలో, ఫ్యాకల్టీ మరియు విద్యార్థి కోఆర్డినేటర్ల సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... అనుభవాత్మక విద్యతో పాటు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాల అభివృద్ధి కోసం ఇలాంటి హ్యాకథాన్‌లు కీలకమని తెలిపారు. విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక దృక్పథాన్ని పెంపొందించి, భవిష్యత్తులో వాస్తవ సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పెంచుతాయని పేర్కొన్నారు.

# ఏడుపాయల నవదుర్గ మాత దర్శనం

- మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ ఆధ్వర్యంలో పూజలు
- పాల్గొన్న ఉమ్మడి సంగారెడ్డి జిల్లా నాయకుల బృందం
- భారీగా తరలివచ్చిన భక్తులు, అభిమానులు
- 30 ఏళ్లుగా కొనసాగుతున్న దర్శన సంప్రదాయం
- సనాతన ధర్మం, దేశాభివృద్ధి కోసం ప్రార్థనలు
- భక్తుల కొరకు అమ్మవారి ఆశీస్సులు కోరిన సత్యనారాయణ




నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 24: మెదక్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గ మాత ఆలయంను మాజీ శాసనసభ్యులు కుర్ర సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆయన మిత్ర బృందం మంగళవారం దర్శించుకుంది. ఉమ్మడి సంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకులతో కలిసి ఆలయానికి విచ్చేసిన సత్యనారాయణ, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ భారతీయ జనతా పార్టీ నాయకులు, సత్తన్న అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా కుర్ర సత్యనారాయణ మాట్లాడుతూ... గత 30 సంవత్సరాలుగా తన ఆధ్వర్యంలో ఈ దర్శన కార్యక్రమం నిరంతరం కొనసాగుతోందని తెలిపారు. సనాతన ధర్మం బలోపేతం కావాలని, భారతదేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.

అలాగే కార్యక్రమానికి హాజరైన తన మిత్రులు, కార్యకర్తలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ బీజేపీ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ సహా పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# రైతుల దీక్షకు మద్దతు తెలిపిన టీజేఏసీ బిజెపి నాయకులు ముకుంద నాగేశ్వర్



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:తెలంగాణ ప్రభుత్వం, రెవెన్యూ శాఖ తరపున వికారాబాద్ జిల్లా పరిగి మండలం కాల్లాపూర్ గ్రామంలో టీజీఐఐసి ద్వారా ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు కొరకు భూమి అవసరమని భావిస్తూ వికారాబాద్ జిల్లా కలెక్టర్ భూసేకరణ కొరకు ఇచ్చిన నోటిఫికేషన్ను రద్దు చేయాలని కాల్లాపూర్ గ్రామస్తులు నిర్వహిస్తున్న దీక్షా కార్యక్రమానికి టీజేఏసీ నాయకులు ముకుందా నాగేశ్వర్ మద్దతు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వం అసంబద్ధ భూసేకరణను ఆపాలని,గత ప్రభుత్వం ఫార్మాసిటీ కోసం సేకరించిన సుమారు 19000 ఎకరాల భూమి ఫ్యూచర్ సిటీగా రియల్ ఎస్టేట్ సిటీగా మారడం, రైతుల పొట్ట కొట్టడం, భూములు కోల్పోయిన రైతులను ఆ ఫోర్త్ సిటీలో భాగస్వామ్యం చేయకుండా కేవలం పెట్టుబడిదారులకు కోసం కొమ్ము కాయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.వికారాబాద్ జిల్లాలో టీజీఐఐసి దగ్గర ఇండస్ట్రియల్ కారిడార్ కోసం 320 ఎకరాల భూమి ఉన్నది ఆ భూమిని కేటాయించకుండా లగచర్లలో భూమిని సేకరిస్తున్న ప్రభుత్వం, 20-30 కిలోమీటర్ల దూరంలోనే ఉన్న కాల్లాపూర్, రాపోల్ గ్రామాలలో 1200 ఎకరాల భూసేకరణకు నోటిఫికేషన్ ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని వారు అన్నారు.ఇందిరమ్మ రాజ్యం అని చెబుతూనే గత కాంగ్రెస్ ప్రభుత్వంలోని మాజీ ప్రధాన మంత్రులు ఇందిరా గాంధీ పివి నరసింహారావు రాజీవ్ గాంధీ తీసుకొచ్చిన,అమలు చేసిన భూసంస్కరణల ద్వారా ఇతర పార్టీ ప్రభుత్వాల ద్వారా పేద రైతుల భవిష్యత్తుకు ఇచ్చిన భూమిని తెలంగాణ ప్రజలకు ఏ ఇండస్ట్రీలు అవసరమో, ఏ ఏ ఇండస్ట్రీలు స్థాపిస్తారో, ఏ ఇండస్ట్రీకి ఎంత భూమి అవసరమో,సమగ్ర ప్రాజెక్టు రిపోర్ట్ లేకుండా అసంబద్ధంగా భూసేకరణ పేరుతో భూములను లాక్కోవడం,భూమినే నమ్ముకుని బ్రతుకుతున్న పేద రైతుల దగ్గర్నుండి భూములను ఈరోజు ఇండస్ట్రియల్ కారిడార్ల పేరుతో ప్రభుత్వం వందల ఎకరాలను లాక్కోవడం ఎంతవరకు సమంజసమని,ప్రభుత్వం నిజంగా ప్రజలు, రైతుల మేలు కోరితే వారి భూముల్లోనే చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు వారికి సబ్సిడీలో ఋణాలను, అవసరమగు పరికరాలను నైపుణ్యాన్ని అందించి వారిని కోటీశ్వరులుగా చేస్తే ప్రజలు అభివృద్ధి చెందుతారు.కాని ప్రభుత్వము భవిష్యత్తు తరాల మేలును దృష్టిలో ఉంచుకొని ఈ అసంబద్ధమైన భూసేకరణకు ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని కోరుతున్నాం

## శ్రీ పాంబండ రామలింగేశ్వర హుండీ లెక్కింపు



క్రైం మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండవెల్లికచెర్ల గ్రామంలో వెలసిన శ్రీ పాంబండ రామలింగేశ్వర ఉగాది బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారికి భక్తులు సమర్పించిన హుండీని మంగళవారం దేవాలయ కార్యనిర్వాహణాధికారి జి బాల నర్సయ్య,చైర్మన్ మైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సాంబశివ సేవా సమితి కమిటీ సభ్యులు లెక్కించడం జరిగింది.హుండినీ విప్పగా రెండు లక్షల 50 వేల 468 రూపాయలు వెలువడినట్లు కార్యనిర్వాణాధికారి జీ బాల నరసయ్య, ఆలయ కమిటీ చైర్మన్ మైపాల్ రెడ్డి తెలిపారు, ఈ కార్యక్రమంలో ఇనిస్పెక్టర్ ప్రణీత్ కుమార్, గ్రామ సర్పంచ్ శ్రీనయ్య, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, దేవాలయ అర్చకులు దశరథం పాండు శర్మ కమిటీ సభ్యులు శ్రీ సాంబశివ సేవా సమితి సభ్యులు దేవాలయ సిబ్బంది గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తిపన్ను చెల్లించకపోతే సీజ్ చేస్తాం

### అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య



గండిపేట(క్రైం మిర్రర్): ఆస్తిపన్ను బకాయిలుగా ఎక్కువగా ఉన్న వాటిని సీజ్ చేయడం జరుగుతుందని అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య సూచించారు. మంగళవారం ఎంఎంపహాడీ ప్రాంతంలో ప్రాపర్టీ ట్యాక్స్ వసూళ్లపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంఎంక్యూ బ్యాంక్వెట్ హాల్ యజమాని సయ్యద్ అయూబ్ ఆలీ హుస్సేన్‌కి చెందిన వాణిజ్య ఆస్తిపై 11,39,149 ప్రాపర్టీ పన్ను బకాయిలు ఉండటంతో సీజ్ చేయడం జరిగింది. ప్రభుత్వం బకాయిలపై వడ్డీపై 90 శాతం రాయితీ కల్పించిందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోని తమ బకాయిలను వెంటనే చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ నిర్మల, టిఐ హరికిషన్, సిబ్బంది పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్‌లకు క్యూకట్టిన వాహనాదారులు

### కొన్ని బంకుల వద్ద నోస్టార్ బోర్డులు



గండిపేట(క్రైం మిర్రర్): ఇరాన్--ఇజ్రాయిల్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో పెట్రోల్ బంక్‌లకు స్టార్ రావడం లేదు. దీంతో రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కొన్ని బంక్‌లు మూతపడ్డాయి. స్టాక్ లేదని బోర్డులు ఏర్పాటు చేశారు. దీనిని చూసిన వాహనాదారులు భారీ ఎత్తున పెట్రోల్ బంక్‌ల వద్దకు చేరుకోని క్యూలైన్‌లు కట్టారు. పెట్రోల్ కోసం వాహనాదారులు భారీగా చేరుకోవడంతో కిలోమీటర్ మేర పోడవు నిలిచింది. పెట్రోల్‌కి ఎలాంటి ఇబ్బంది లేదని ఇప్పటి వరకు అధికారులు తెలియజేసినప్పటికి కూడా పెట్రోల్ బంక్‌ల వద్ద భారీగా వాహనాలతో బంకుల వద్ద వేచి చూస్తున్నారు. కొన్ని పెట్రోల్ బంక్‌ల వద్ద నోస్టార్ బోర్డులు ఏర్పాటు చేయడంతో ప్రజలు బంకులకు క్యూకడుతున్నారు.

# తెలంగాణ పోలీస్ అకాడమీలో బాండెడ్ లేబర్ నిర్మూలనపై రాష్ట్రస్థాయి వర్క్‌షాప్




గండిపేట(క్రైం మిర్రర్): ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో బాండెడ్ లేబర్ సిస్టమ్(అబాలివన్) చట్టం 1976 అమలుకు 50 సంవత్సరాలు పూరై ?తన సందర్భంగా బాండెడ్ నిర్మూళనపై రాష్ట్రస్థాయి ఒకరోజు వర్క్‌షాప్‌ను దివ్య దిశా, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మిక, రెవెన్యూ, పోలీస్ శాఖలు, స్వేచ్ఛా గమనం(ఎన్‌జీవో), దివ్య దిశ(ఎన్‌జీవో) సంస్థల ప్రతినిధులు సహా సుమారు 300 మంది పాల్గొని చట్ట అమలు, సవాళ్లు, పరిష్కారాలపై చర్చించారు. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్ట్ మాట్లాడుతూ బాండెడ్ లేబర్ సమస్య మానవ అక్రమ రవాణాలో భాగమైందని, దీనిని ఒక్క శాఖతో మాత్రమే నిర్మూలించడం సాధ్యం కాదని పేర్కొన్నారు. రెవెన్యూ, పోలీస్, ఎడ్యుకేషన్, కార్మిక శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు సున్నితంగా వ్యవహరించడంతో పాటు సంబంధిత చట్టాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జిల్లాస్థాయిలో బలమైన బందాల ఏర్పాటుతో పాటు బాధితులను గుర్తించే ప్రక్రియలో ఉన్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. పరిహారం అందించడంలో ఉన్న అడ్డంకులను ప్రభుత్వ దష్టికి తీసుకురావాలని సూచించారు. బాండెడ్ లేబర్ సమస్య చిన్న పిల్లలకే పరిమితం కాకుండా పేద, రోజు వారి కూలీలకు కూడా ప్రభావితం చేస్తుందని గుర్తించాలని తెలిపారు. అలాగే ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ వంటి కార్యక్రమాలతో పాటు ప్రజల్లో అవగాహన పెంచేందుకు చిన్న వీడియోలను రూపొందించాలని సూచించారు. వర్క్‌షాప్‌లో పాల్గొన్న ప్రతినిధులు బాధితుల పట్ల మానవీయ దక్పదంతో పని చేయాలని కోరారు. ఐజేఎం, దివ్య దిశ సంస్థల సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పెషల్ కమిషనర్ ఆఫ్ లేబర్ పమేలా సత్పతి, అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ జి.కవిత, ఐజేఎం ప్రతినిధి జోబి ఏసుదాస్, దివ్య దిశ కన్వీనర్ డాక్టర్ ఇపిడోర్ ఫిలిప్స్, కుమారి మెరక, అడ్వకేట్, వివిధ జిల్లాల నుంచి రెవెన్యూ కార్మిక, పోలీస్, ఎన్‌జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు




# కొత్త హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 24:** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయక కొత్త హామీల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు.మంగళవారం రోజున ఇంటింటికి సిపిఎం పార్టీ కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఇంటింటి సిపిఎం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు రేషన్ కార్డులో అన్ని రకాల పెన్షన్లు పెంచుతామని రైతు రుణమాఫీ రైతు బంధు మహిళలకు డబ్బులు ఇస్తామని చెప్పిన హామీలు అమలు చేయకపోగా బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయడానికి బడ్జెట్ కేటాయించకుండా కొత్త పథకాలు అమలు చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మూసి సుందరీ కరణ పేరుతో నూతన విద్యా విధానం ప్రైమరీ స్కూల్ పేరుతో విద్యను నాణ్యమైన విద్యను అందిస్తూ మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేస్తామని రైతులకు రుణమాఫీ చేస్తామని హైదరాబాదు చుట్టూ రోడ్లు ఏర్పాటు చేసి హైదరాబాదు నగరాన్ని అభివృద్ధి చేస్తామని అనేక పథకాలు అమలు చేస్తామని చెప్పడం తప్పుతుంది కానీ గ్రామాల్లో ఉన్న రైతులకు ఉపయోగపడే భూనాదిగాని కాలువ పూర్తి చేయడం కోసం కాలువలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించడంలో కాలువలు పూర్తి చేసి రైతులకు నీళ్లు అందించడంలో ఈ ప్రభుత్వానికి శక్తశుద్ధి లేదని అమలు కానీ హామీలను పక్కనపెట్టి ప్రజా సమస్యలను పరిష్కారం చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం,సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, మండల కమిటీ సభ్యులు రాసమల్ల సత్తయ్య,తుమ్మల సత్యనారాయణ రెడ్డి,మల్లెల

# ప్రజలు పరిసరాలను అపరిశుభ్రం చేయవద్దు

### అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య




**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజలు చెత్తచెదారాలను ఎక్కడపడితే అక్కడ వేసి పరిసరాలను అపరిశుభ్రం చేయవద్దు అని అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య అన్నారు. మంగళవారం 99 రోజుల ప్రజాపాలన పట్టణ ప్రణాళికలో భాగంగా అత్తాపూర్ సర్కిల్‌లోని అన్ని వార్డులలో శానిటేషన్ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్లు, ఆర్‌పీలు, ఎస్ఎఫ్ఏలు, ఎస్ఎస్‌లు, సీవోలు కలిసి జివిపిలను గుర్తించి తొలగించే కార్యక్రమం చేపట్టారు. అలాగే ఎస్ఏటి ఆటోకు చెత్త ఇవ్వని ఇళ్లకు వెళ్లి ప్రతి రోజు తమ ఇంటి చెత్తను ఎస్ఏటి ఆటోకు ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అత్తాపూర్-- గ్రేవ్‌యార్డ్, మల్లయ్య టవర్స్ వెనుక భాగం, హైదర్‌గూడ-- ఎర్రబోడ మెయిన్ రోడ్డు, సులేమాన్‌నగర్-- పిల్లర్ నెంబర్ 207, శాస్త్రీపురం--హెచ్‌కేజీఎన్ ఫర్నిచర్ రోడ్, కాటేదాన్-- మోహిఫిల్ పాయింట్, మైలార్‌దేవ్‌పల్లి-- రామకృష్ణ జంక్షన్‌లలో శానిటేషన్ ర్యాలీ, అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. ప్రతి కుటుంబం తమ బాధ్యతగా ఇంటి చెత్తను ప్రతి రోజూ ఎస్ఏటి ఆటోకు అందించాలన్నారు. శుభ్రమైన, ఆరోగ్యకరమైన పపరిసరాల కోసం ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఈ ఎస్‌డబ్ల్యూ?యఎం తిరుపతి, ఏఈ ఆశిష్, సిబ్బంది పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపడాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### సిడిపిఓ లు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలి

### ఆర్బిఎస్కే వైద్యుల ద్వారా సామ్ మ్యామ్ పిల్లలకు వైద్య పరీక్షల నిర్వహణ

### అంగన్వాడీల పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** అంగన్వాడీ కేంద్రాల పనితీరు మరింత మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంగన్వాడీల పని తీరుపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి కేవలం 36 శాతం మంది పిల్లలు మాత్రమే 21 రోజుల కంటే ఎక్కువగా వస్తున్నారని అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన పౌష్టికాహారం మంచి పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నప్పటికీ పిల్లలు రాకపోవడానికి గల కారణాలను గమనించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు గమనిస్తూ లోపం ఉంటే వెంటనే అవసరమైన పోషకాలు అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఈ అంశాన్ని తల్లిదండ్రులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.సిడిపిఓలు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ ప్రజలలో విశ్వాసం కల్పించి అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలు రెగ్యులర్ గా వచ్చేలా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలు పిల్లల హాజరు చాలా కీలకమని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో రిజిస్టరైన పిల్లలు కనీసం 85 శాతం కంటే ఎక్కువ హాజరు కావాలని కలెక్టర్ సిడిపిఓ అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు.గర్భిణీ స్త్రీలు పిల్లలు బాలింతలు అంగన్వాడి కేంద్రాలకు వచ్చే హాజరు శాతం ఖమ్మం అర్బన్ మధిర మండలంలో చాలా తక్కువగా ఉందని అన్నారు. నిర్లక్ష్యం ఎట్టి పరిస్థితుల్లో సహించమని భవిష్యత్తులో ఇంప్రూవ్ కాకపోతే చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రతి సూపర్ వైజర్ తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను రెగ్యులర్ తనిఖీ చేస్తూ పని తీరు ఇంప్రూవ్ అయ్యేలా చూడాలని అన్నారు. ఏప్రిల్ నెలలో ఇంప్రూవ్ మెంట్ లేని పక్షంలో చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. మధిర ప్రాంతంలో గర్భిణీ మహిళలు బాలింతలతో సమావేశం నిర్వహించి వారికి అవసరమైన వసతులు అంగన్వాడీ కేంద్రంలో అందుబాటులో ఉండేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సిడిపిఓ మండల పరిధిలో ఎన్ని అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేస్తున్నారో రిపోర్టు తయారు చేయాలని ప్రతి నెలా కనీసం 15 రోజులు ఫీల్డ్ విజిట్స్ చేయాలని కలెక్టర్ అన్నారు. పిల్లల ఎదుగుదల రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తూ సామ్ మ్యామ్ పిల్లలను గుర్తించి వారికి అవసరమైన పోషకాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు ఆర్బీఎస్కే వైద్యులు పంపుతున్నామని పిల్లలకు అవసరమైన వైద్య పరీక్షలు వైద్యులు నిర్వహించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ర్బిఎస్కే వైద్య బృందాలు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసే ముందే సమాచారం అందిస్తే సామ్ మ్యామ్ పిల్లలను వైద్య పరీక్షలకు అందుబాటులో పెడతారని అంగన్వాడీ కేంద్రాలలో ఆర్.బీ.ఎస్.కే. వైద్యుల బృందం కనీసం రెండు గంటల సమయం గడపాలని కలెక్టర్ సూచించారు.రాబోయే నెల రోజుల వ్యవధిలో కనీసం 500 మంది పిల్లలు సామ్ మ్యామ్ నుంచి బయట పడేయడమే లక్ష్యంగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పిల్లలందరికీ ఆభా ఆధార్ అపార్ కార్డు 100 శాతం జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో మెనూ తప్పకుండా పాటించేలా చూడాలని పిల్లలకు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు రెగ్యులర్ గా కోడి గుడ్లు పంపిణీ చేయాలని అన్నారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన మేర టాయిలెట్స్ విద్యుత్ సరఫరా త్రాగునీటి సరఫరా వంటి పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ప్రదీప్ బాబు సిడిపిఓలు అంగన్వాడీ టీచర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక క్వారీలో కార్మికుల ఆవేదన

### వివక్షపై గళమెత్తిన గ్రామస్థులు

### నిరుపేద కార్మికులకు అన్యాయం?

### 240 కుటుంబాల భవిష్యత్తు ప్రశ్నార్థకం




**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి** మహాదేవపూర్ మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి వన్, టూ మరియూ మహదేవపూర్ టూ ఇసుక క్వారీలలో కార్మికుల విభజన ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గ్రామంలోని క్వారీలను వార్డుల వారీగా విభజించిన తరుణంలో, ఇన్-ఛార్జ్ ల పనితీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మండల కేంద్రానికి చెందిన నారా పవన్ కళ్యాణ్ గ్రామంలోని పేద కార్మికులకు అండగా నిలుస్తున్నారు. ఒకటి మరియూ ఏడవ వార్డుల బాధ్యత తీసుకున్న నారా పవన్ కళ్యాణ్, కార్మికులందరినీ సమన్వయం చేస్తూ, ఎవరి వార్డులో వారికి పని కల్పిస్తూ సక్రమంగా నిర్వహిస్తున్నారు. ఇక్కడి కార్మికులు ఆయన పనితీరు పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మరియూ ఎనిమిది, పదనాలుగు వార్డుల బాధ్యత చేస్తున్న వ్యక్తి తీరుపై కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పని కోల్పోయిన కార్మికులు ఫోన్ చేసినా ఆయన స్పందించడం లేదని బాధితులు వాపోతున్నారు. దీంతో రోడ్డున పడ్డ 240 కుటుంబాలు సదరు వ్యక్తి బాధ్యతారాహిత్యం వల్ల సుమారు 240 కుటుంబాలు ఉపాధి కోల్పోయి ఆర్థికంగా నష్టపోతున్నాయి. ఒక చిన్న కుర్రాడైన పవన్ కళ్యాణ్ అంత పద్ధతిగా అందరికీ న్యాయం చేస్తున్నప్పుడు, సదరు వ్యక్తి ఎందుకు చేయలేకపోతున్నారు అని బాధితులు వాపోతున్నారు. బాధ్యత నెరవేర్చలేనప్పుడు ఆ పదవి ఎందుకు? అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. తమ పొట్ట కొడుతున్న ఈ వివక్షపై వెంటనే సీఐ, ఎస్ఐ మరియూ గ్రామ సర్పంచ్ తక్షణమే స్పందించి, బాధితులకు న్యాయం చేయాలని, అందరికీ సమానంగా పని కల్పించాలని మహాదేవపూర్ గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మిషన్ భగీరథ నీళ్లు రెండు రోజులు పైపులైన్ మరమ్మత్తు వలన నిలిపివేత



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 24:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి డివిజన్ మిషన్ భగీరథ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ పి కరుణాకరన్ మంగళవారం రోజు పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో ప్రజలు,ప్రజాప్రతినిధులు పైపులైన్ మరమత్తుల వలన మిషన్ భగీరథకు వచ్చే గోదావరి నీళ్లు భువనగిరి మండలశీ హన్మాపురం పోలీసు హెడ్ క్వార్టర్స్ దగ్గర 900 పైపులైన్ మరమ్మత్తుల కారణంగా గోదావరి నీటిని తేదీ:25-03-2026 నుండి తేదీ:26-03-2026 వరకు నిలిపివేయడం జరుగుతున్నదనీ దీని కారణశీగా జిల్లాలోని బీబీనగర్ 30,వలిగొండ 73, భువనగిరి 56, ఆత్మకూరు(ఎం) 24, మోటకొండూరు10, యాదగిరిగుట్ట 06,పోచంపల్లి 24, రామన్నపేట 8,మండలాల పరిధిలోని ఆవాసాలకు నీటి సరఫరాను నిలిపి వేయబడునని తెలియచేసారు.గోదావరి నీటి సరఫరా నిలిపివేస్తున్నందున ప్రజలు గమనించాలని మిషన్ భగీరథ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ పి కరుణాకరన్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలియజేశారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.